ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-88	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర.

కరెస్పండెంటు
చేనేత
కాటన్ ప్రింట్స్‌లో
అందమైన డిజైనులు, నమ్మకమైన ప్రింట్
120 సి ఎమ్ వెడల్పు
తేజూ మల్స్
టక్సటైల్ ఎంపోరియం
ఎమ్ జి రోడ్ సికింద్రాబాద్

112654

సంపుటి : 12 సంచిక 204 * సికింద్రాబాద్ 27—4—1972 గురువారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

విధ్వంసక చర్యవల్ల ట్రెయిన్ పట్టాలుతప్పి 21మంది దుర్మరణం

37 మందికి గాయాలు: పెనుగొండ సమీపాన దారుణ సంఘటన

బెంగళూర్, ఏప్రిల్ 26 (పి.టి ఐ యుఎన్ఐ)

బెంగళూర్ హుబ్లీ పాసింజర్ ట్రెయిన్ ఇక్కడికి 120 కిలో మీటర్ల దూరానఉన్న పెనుగొండ-బాకరాలపల్లి మధ్య పట్టాలు తప్పిన సంఘటనలో 21 మంది మరణించారు, మరి 37 మంది గాయపడ్డారు. విధ్వంసకచర్యే ఈ దుర్ఘటనకు కారణమని అనుమానిస్తున్నారు.

బాకరాలపల్లి-పెనుగొండ సేక్షన్ల మధ్య నిర్మానుష్య పర్వత ప్రాంతంలో చిన్న వాగుపై గల బిడ్జి వద్ద ఇంజన్ బోగీలు 13 మీటర్ లోతున అగాధంలో పడిపోయినవి అక్కడ రెండుపట్టాల ఫిష్‌ప్లేట్లు బోల్టులు తొలగించబడి ఉన్నవి అవి పట్టాల పక్కనే పడిఉన్నాయి.

పడిపోయిన బోగీల క్రింద మరి కొన్ని మృత దేహాలు ఉండవచ్చు ననుకొంటున్నారు గాయపడిన వారిలో 10 మంది పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది

మిగిలిన బోగీలలోని వయాణికులు పడిపోయిన బోగీలలోని మృతులదేహాలను గాయపడిన వారిని బయటకి తియడంలో ఎంతగానో తోడ్పడారు కటిక చీకటిలో తమ ప్రాణాలు లెక్కచేయకుండా ఆకులు అలం పోగు చేసి మంటపెట్టి ఆ వెలుగులో సహాయ కార్యక్రమం జరుపుచుండారు.

ఈ ప్రమాదం జరగడానికి అరగంట క్రితమే ఒక డీజిల్ బస్సు ట్రెయిన్ సురక్షితంగా ఆ మార్గాన వెళ్ళినది ఈ వాసింజర్ రావటానికి కొన్ని నిముషాల ముందుగానే ఎవరో విష్‌ప్లేట్ తొలగించి ఉంటారని అనుమానిస్తున్నారు రైల్వే సిబ్బంది లోపమేమీలేదని రైల్వే మంత్రి శ్రీ హనుమంతయ్య తెలిపినటు పి టి ఐ విలేకరి పేర్కొంటున్నారు

గాయపడినవారిలో 25 మందిన ఆసు

(మిగతా 2వ పేజీలో)

సి.ఐ.ఎ. చర్యలు హానికరమని అమెరికాకు స్పష్టీకరణ

లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (పి టి ఐ, యు ఎన్ ఐ)

అధికారపార్టీలోకి వివిధ రాష్ట్ర వర్తుల్యాలలోకి చొరబడేందుకు అమెరికాగూఢచారిశాఖ (సి ఐ ఎ) సాగిస్తున్న యత్నాలు మనదేశంతో సంబంధాల మెరుగుదలకు దోహదంచేయవని కేంద్ర వర్తుత్వం స్పష్టం చేసింది

కేంద్ర హోం శాఖమంత్రి ఎఫ్ హెచ్ మొహిసిన్ లోక్‌సభలో శ్రీ పిలు మోదీ ప్రశ్నకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈవిషయం తెలియజేసారు

అమెరికా గూఢచారిశాఖ ఏజెంట్లు అధికార పార్టీలోకి వివిధ రాష్ట్ర వర్తుల్యాలలోకి ప్రత్యక్షంగానో పరోక్షంగానో యత్నిస్తున్నారని బొంబాయికి చెందిన ఒక పత్రికలో వచ్చినవార్తలు వర్తుత్వానికి తెలుసా? అని శ్రీమోదీ ప్రశ్నించారు

అమెరికా గూఢచారిశాఖ ఆదరాలిమూలాలు పొందిన ఇండియన్ అసెంబ్లీ ఆఫ్ యూత్" అనే సంస్థ కార్యకలాపాలను వివరిస్తూ ఢిల్లీలోనిఒక జాతీయ పత్రిక ప్రచురించిన వార్తకూడా వర్తుత్వానికి తెలుసని మొహిసిన్ శ్రీవి కే దేవ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

కాంగ్రెస్ నాయకుల సస్పెన్షన్ పై ఎ. ఐ. సి. సి. పరిశీలన

పి సి సి అధ్యక్షుడు ఇస్మాయిల్ వివరణ

(ఆంధ్రభూమి వార్తినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 26

రాష్ట్రంలోని ఐదుగురు మాజీమంత్రులతోసహా 14మంది కాంగ్రెస్ అగ్రనాయకులను సస్పెండ్ చేయడం శ్రీ పి తిమ్మారెడ్డి పార్టీనుండి అహిష్కరించడాన్ని ఎ ఐ సి సి కమిటీకినివేదిస్తుందని పి సి సి అధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్ చెప్పారు

సస్పెండ్ చేసిన నాయకులకు సంబంధించి తనవద్దఉన్న సమాచారాన్ని కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ డి సంజీవయ్యకు అప్పగించానని ఆయన చెప్పారు శ్రీ ఇస్మాయిల్ నేటిరాత్రి ఢిల్లీనుండి విమానంలో ఇక్కడకు తిరిగివచ్చారు విమానం

(మిగతా 2వ పేజీలో)

ముర్రీలో భారత-పాక్ చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)

భారత-పాక్ శిఖరాగ్ర చర్చలకు ఎజెండా రూపొందించేందుకు ఉభయదేశాల వర్తుత్వాధినేతల ప్రత్యేక దూతలు నేడు మూడున్నర గంటలసేపు చర్చలుజరిపారు

పాకిస్తాన్‌లో రావల్పిండికి 56 కిలో మీటర్ దూరంలోని ముర్రీలో ఈ చర్చలు జరుగుతున్నాయి.

భారత ప్రభుత్వ విదేశాంగ విధాన నిర్ణాయక సంఘం అధ్యక్షుడు శ్రీ డి పి ధార్ నాయకత్వాన భారత ప్రతినిధి వరం ఈ చర్చలలో పాల్గొంటున్నది.

పాక్ విదేశాంగ శాఖ వర్తాన కార్యదర్శి అజీజ్ అహ్మద్, పాక్ అధ్యక్షుని పత్యేకసలహాదారు రఫీక్ ఈ చర్చలలో పాకిస్తాన్ తరఫున పాల్గొంటున్నారు

నేడు ఉదయం రెండు గంటల సేపు మధ్యాహ్నం గంటన్నరసేపు చర్చలు జరిగాయి

గతడిసెంబర్‌లో యుద్ధం సందర్భంగా సంబంధాలు తగ్గతెప్పు లెనసమ్మత ఉభయదేశాలమధ్య చర్చలు జరగటం నిశ్చితమే

చర్చలు "సుహృద్భావపూర్వక" వాతావరణంలో జరిగినట్లు పాకిస్తాన్ ప్రతినిధి పత్రికలకుచెప్పినట్లు తెలిపినట్లుగా ఎ ఎఫ్ పి వార్తాసంస్థ పేర్కొంటున్నది

చర్చించిన అంశాలగురించి ప్రకటించలేదు చర్చలపై అధికార ప్రకటన నేటిరాత్రి వెలువడుతుందని పాక్ రేడియో పేర్కొన్నది కాని అర్ధరాత్రివరకు ప్రకటన జారీకాలేదు.

చర్చలు నేడు కొనసాగింపు

చర్చలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయని ఉభయదేశాలకు సంబంధించిన అన్ని అంశాలు ప్రస్తావనకు వచ్చాయని

మరి కొన్ని సైగాన్ సైనిక స్థావరాలు కమ్యూనిస్టుల వశం

సైగాన్, ఏప్రిల్ 26 (రాయిటర్ ఎ పి ఎ.ఎఫ్ పి యు పి ఐ

కమ్యూనిస్టు దళాలు టాంకుల సహాయంతో మెకాంగ్ డెల్టావైపు పురోగమిస్తున్నాయి ఇప్పటికే మూడు దళాలనుండి కమ్యూనిస్టు ఒకేడివిజన్ తమతోలెక పోతున్న దక్షిణ వియత్నామ్ దళాలకు కొత్త సమాదము ఎర్పడినది

ఉత్తర వియత్నామ్ టాంకులదళం కాంబోడియానుండి సైగాన్‌కు 52 కిలో మీటర్ల వైశాల్యంగాగల మెకాంగ్ డెల్టావైపుగా వయనిస్తున్నాయని సైగాన్‌లోని సైనిక వర్తినిధి చెప్పారు

అయితే దక్షిణ వియత్నామ్ దళాలు విమాన దాడులలో టాంకులు ధ్వంసం చేసాయని అనంతర కమ్యూనిస్టు దళాల దాడి కనుపించలేదని ఆయన అన్నారు

సెంట్రల్ హైలాండ్స్‌లోని కాంటుమ్ పట్టణం పైగూడా కమ్యూనిస్టుదళాలు పురోగమిస్తున్నాయి సరిహద్దు గల ఎదారిదిశ సావరిలం కమ్యూనిస్టు దళాల వశమైనది ఈ స్థానం వతనం కావటంతో ఉత్తర దక్షిణ ప్రాంతాలను కలిపే ప్రధానజాతీయ రహదారి వెంట రాకపోకలకు విఘాతం ఏర్పడినది.

సైగాన్‌కు 52 కిలోమీటరు వాయవ్యంగాగల కాంటుమ్ శివారులో దీర్ఘకాలపోరాటం జరుగుతున్నట్లు తాజా వార్తలవల్ల తెలుస్తున్నది కాంటుమ్ పట్టణానికి 18 మీటర్ల దూరంలో గల నదికి ఇంకా పరదలుతగక పోవడం వల్ల యీ రంగంలో కమ్యూనిస్టు సైన్యాల పురోగమనం కొంతఆగిపోయినది

సూక్ష్మ జీవులపై సాంధ్రార్థికశక్తి ప్రభావం

"అపోలో-16" అపూర్వ ప్రయోగం

హ్యూస్టన్ కోదసీ పరిశోధనా కేంద్రం ఏప్రిల్ 26 (ఎ పి)

భూమికి రెండు లక్షల మైళ్ళ దూరాన "అపోలో-16" అంతరిక్ష నౌక నుండి కోదసీ యాత్రికుడు మాట్లాడుతూ బయటకు వచ్చి తమ నౌకకు వెనుక భాగాన అమర్చిన కెమెరాల నుండి చంద్రమండల దృశ్యాల టెలివిజన్ బయటకు తీశారు

కోదసియాత్రికులు చంద్రుని ధరం చిన మాట్లాడుతూ చీకటిగుహల రూపు అధారంగా అంతరిక్ష నౌక నుండి ప్రయాణిస్తూ 15 అడుగుల దూరాన ఉన్న కెమెరాలను అయన సమీపించారు.

చంద్రమండలం విస్తృత ప్రాంతాలు, మనకు కనిపించని చంద్ర గోళపు రెండవ వైపును ఈ కెమెరాలు ఫోటో గ్రాఫ్ చేసినవి ఆ టెలివిజన్ చిత్రాలు పొందిపు ఉంటుంది

"అపోలో-16" నిర్దిష్ట కార్యక్రమాలలో ఈ కోదసీవిహారం చివరిదిగల 6కోట సూక్ష్మ కణములకిల భరిణను సౌరధార్మిక వభావానికి లోనయ్యేలాగా కొంతసేపు బయటఉంచే కార్యక్రమంకూడా మాట్లాడ్డి నిర్వహించారు

భూమండలానికి లక్షలాంటి మైళ్ళ దూరానఉన్నప్పుడు ఈప్రయోగాలు నిర్వహించారు ఈ ప్రయోగాలకు 62 నిముషాలసేపు పట్టనది నిన్నటివాలలో జాప్యం వల్ల ఈ ప్రయోగాన్ని గంట ఆలస్యంగా పారంభించారు

"అపోలో-16"లోని ఈ చంద్రమండల యాత్రికులు జాన్ డూక్ జాన్‌యంగ్ చంద్రమండలంపై దిగి కొద్దిసేపు సాగించిన సమయంలో మాట్లాడ్డి తమ కోదసీనౌకలో చంద్రమండలం చుట్టూ పరిభ్రమిస్తారు. కోదసీ నౌకనుండి బయటకువచ్చి ఫిలిమ్‌లు తీసే కార్యక్రమాన్ని అయన సమర్థవంతంగా నిర్వహించారు నౌకలోని మిగిలిన ఇద్దరు ఈ కార్యక్రమాన్ని గమనించారు.

మార్కెట్ విలువ చెల్లించకుండానే భూమి స్వాధీనం

29వ రాజ్యాంగ సవరణ బిలు లోక్‌సభలో ప్రవేశం

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 పిటిఐ)

గరిష్ఠ పరిమితికి మించిన భూములు మార్కెట్ రేటుపైన నష్టపరిహారం చెల్లించకుండా లేకుండా స్వాధీన పరచుకోవడానికి రాష్ట్రాలకు అధికారమిస్తున్న 29వ రాజ్యాంగ సవరణ బిలును న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్ గోఖలే నేడు లోక్‌సభలో పవేశపెట్టారు

ఈ సవరణను 1964 జూన్ 20 నుండి అమలులోనికి తీసుకు రావడానికి బిల్లుతద్దేశిస్తున్నది రాజ్యాంగం 31 (1)వ సూత్రములో 11వ రాజ్యాంగ సవరణచట్టం రెండవ మినహాయింపును పొందువరకున లేదీనుండి ప్రస్తుత సవరణను అమలులోనికి తీసుకురావాలన్నది ఇప్పటి బిల్లు ఉద్దేశం.

అప్పుడున్న గరిష్ఠ పరిమితిలేదా అ తర్వాత నిర్ణయించే గరిష్ఠపరిమితికిలోపుగా స్వంతసొగుబడిలోఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకొన్నట్లయితే మార్కెట్ రేటుప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఇదివరకు ఉండేది చాలరాష్ట్రాలు ఈలోపల ఎప్పటికప్పుడు మార్చదానికిపీలినవద్దతిలో నిర్వచించిన గరిష్ఠ పరిమితి ప్రాతిపదికపై తూసంస్కరణలను అమలుపరచాయి

అయితే ప్రభుత్వ ఆశయాన్ని మరింత స్పష్టంచేయడానికి రెండవమినహాయింపును కూడా సవరించడానికి ప్రస్తుత బిల్లును ప్రవేశపెడుతున్నారు అనేక రాష్ట్రాలు భూసంస్కరణలను కచివరకే అమలుపరచాయి కాబట్టి ప్రస్తుత బిలు ద్వారా సంకల్పించిన సవరణను మొదటి సవరణ రోజు నుండే అమలు పరచాలని ప్రస్తుత బిలు ఉద్దేశిస్తున్నది

యాగ్నిక్ ప్రమాదస్థితి

అహమ్మదాబాద్ 26 (యు ఎన్ ఐ)

గాంధేయవాది శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ ఆరోగ్యపరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉన్నదని అనుపతి సూపరింటెండెంట్ చెప్పారు

గుమాస్తాను మంత్రి చెంపదెబ్బకొట్టగా ఉద్యోగుల సమ్మె

బైసాసా (బిహార్) ఏప్రిల్ 26 (పి టి ఐ)

ఈనెల 23న ఒకమంత్రి ఇక్కడి ఒక ప్రభుత్వకార్యాలయంలోని గుమాస్తాను చెంపదెబ్బ కొట్టాడని ఆక్షేపణనూచనగా స్థానిక ప్రభుత్వ కార్యాలయాలలోని నాన్ గజిటెడ్ ఉద్యోగులు పనిమానివేతసమ్మె చేశారు

నిన్నజరిగిన సమావేశంలో ప్రభుత్వ గుమాస్తాపై చేయిచేసుకున్నమంత్రి రాజీనామా ఇవ్వాలని కోరారు

ప్రభుత్వ రంగంలో వాడకవస్తువుల ఉత్పత్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)

వాడకవస్తువుల ఉత్పత్తి విభాగంతో సహా అవసరాలతో పోలిస్తే రానున్న సంవత్సరాలలో ఉత్పత్తి చాలా తక్కువగా ఉండే కొత్త విభాగాలను ప్రభుత్వరంగ పరిశ్రమల కార్యక్రమాలను విస్తృత పరచనున్నట్లు వారిశ్రమికాభివృద్ధిశాఖ ఉపమంత్రి సిదేశ్వర్ ప్రసాద్ నేడు లోక్‌సభలో చెప్పారు

ప్రభుత్వ రంగంలో వాడక వస్తువుల ఉత్పత్తికి సంబంధించిన ప్రతిపాదనలు కొన్ని పరిశీలనలో ఉన్నాయని వీటిలో కొన్నిటి ఉత్పత్తి అవకాశాలకు సంబంధించిన నివేదికలు రూపొందించారని ఆయన చెప్పారు.

పనిపిలల ఆహారపదార్థాలు, విద్యుత్ దీపాలు బ్యాటరీలు, కార్బన్ ఉత్పత్తులు మొదలైన పరిశ్రమలను ఐదవ పణాళికలో ప్రభుత్వ రంగంలో ఏర్పాటుచేయ సంకల్పించినట్లు శ్రీ సిదేశ్వర్ ప్రసాద్ చెప్పారు

నిక్సన్ పర్యటనకు చైనా కోటిడాలర్ల బంగారం వసూలుచేసినట్టు వెల్లడి

శాన్ఆంటోనియో, (టెక్సాస్) ఏప్రిల్ 26 (ఎ.పి)

నిక్సన్‌ను చైనాలో పర్యటించేందుకు అనుమతించడానికి పూర్వం కమ్యూనికేషన్ సౌకర్యాలకోసం చైనా అమెరికా నుండి కోటిడాలర్ల విలువగల బంగారం వసూలుచేసినట్టు అమెరికన్ కాంగ్రెస్(పార్లమెంటు) సభ్యుడు హెన్రీ గోంజాలెజ్ చెప్పారని శాన్ ఆంటోనియో ఎక్స్ ప్రెస్ పత్రిక వెల్లడించింది

ఢాకా సమ్మతించనిది యుద్ధఖైదీల సమస్య పై ఒప్పందం అసాధ్యం

బంగ్లాదేశ్ ప్రధాని ముజీబుర్ రహమాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ సమ్మతించనిది యుద్ధఖైదీల విషయంలో భారత దేశం పాకిస్తాన్‌తో ఎటువంటి ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికీలేదని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజీబుర్ రహమాన్ పేర్కొన్నారు

పాకిస్తాన్‌తో భారత వర్తుత్వం చర్చలు జరపవలసిఉండటంపై ముజీబుర్ రహమాన్ ఎటువంటి ఖండన చేయలేదు పాకిస్తాన్‌తో కుదుర్చుకొనేటి రాజీని గురించి భారత వర్తుత్వం తమతో సంప్రతించవలసి ఉండవలసి అయిన అభిప్రాయ పడినారు

న్యూయార్క్ టైమ్స్ పత్రిక స్థానిక సంపాదకులు కుల్దీప్ నాయర్ ముజీబుర్ రహమాన్‌తో 80నిముషాలసేపు జరిపిన ఇంటర్వ్యూలో భారత ఉపఖండాన్ని ఎదుర్కొనే వివిధ సమస్యలపై ఆయన అభిప్రాయాలను వ్యక్తం చేశారు

యుద్ధఖైదీల సమస్యపై ఢిల్లీ వర్తుత్వం తన ఇష్టమొచ్చిన రీతిగా నిర్ణయాన్ని తీసుకొనవచ్చని భారత ముక్తివాహిని దళాల సర్వోన్నత కమాండ్‌కు పాక్ సైన్యాలు లొంగిపోయినవని అనడం "వ్యాయశాస్త్ర కల్పన" మాత్రమేనని కుటో అనడంపై అదికల్పనకాదని యదార్థమని భారత సైన్యం మిత్రసైన్యమనిసంయుక్తకమాండ్‌కు పాక్ సైన్యాలు లొంగిపోయాయని ముజిబ్ అన్నారు

పాకిస్తాన్‌లోని బెంగాలీలనుపంపి వారికి ఐదులు యుద్ధఖైదీలను తమదేశానికి కుటో తరలించుకొన వలదాదని కాని పౌరులు మాదుగా యుద్ధఖైదీలనువదలడం ఎక్కువకాలం జరుగదనిబంగ్లాదేశ్‌లో ఓపారిలకుబదులుగా పాకిస్తానులోని ఒకగారీలను పరిమాయించుకొనడానికి తాము సిద్ధమేనని ముజిబుర్ రహమాన్ స్పష్టం చేశారు.

యుద్ధనేరస్థులను ఏమాత్రం క్షమించడానికి వీలులేదని యుద్ధదిలక్షల మందిని హింసించి మారణహోమ్మడగా హత్యలుజరిపి మానభంగాలు దోపిడీలుచేసిన వారిని క్షమించకుండా వదలడం అసంభవమని ఎవిధంగా వారిని క్షమించగలమని బంగ్లాదేశ్ ప్రధాని ప్రశ్నించారు

పాక్ సైనికులలో నేరాలు చేసినట్టు స్పష్టంగా ఆధారాలు కలవారినే విచారించుతామని నిష్పాక్షికంగా న్యాయంగా విచారణను కొనసాగిస్తామని యదార్థంలో పాకిస్తానీలే ముందుకువచ్చి దోషులను విచారణకు పెట్టాలని కోరారని ఆయనఅన్నారు

నేరాలు చేసినవారిని పాకిస్తాన్ విచారించగలదని అనగా వారెవరు. నేరాలు జరిగినది బంగ్లాదేశ్‌లోకాని పశ్చిమ పాకిస్తాన్‌లో కాదుకదా! అని ముజీబుర్ రహమాన్ అడిగారు

పాకిస్తాన్‌లోని బెంగాలీలను తీసికొనివచ్చి బంగ్లాదేశ్‌లో వదలాలని ఏమీలేదని వారిని పంజాబ్ సరిహద్దుల వరకు పంపిస్తే అక్కడి నుండి భారత ప్రభుత్వంవారు ఇక్కడికి చేరవేయగలరని బంగ్లాదేశ్ ప్రధాని తెలిపారు.

జర్నలిస్టుల విధి నిర్వహణకు రాజకీయ పార్టీల ఆటంకం

వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య చైర్మన్ కోల్పే విమర్శ

బొంబాయి, ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)

తమకునచ్చని వార్తలను ప్రచురిస్తున్న పత్రికా సంపాదకులను పాత్రికేయులను బెదిరిస్తున్న రాజకీయపార్టీలుచర్యలపట్ల వర్కింగ్ జర్నలిస్టుల జాతీయసమాఖ్య నిరసనతెలిపినది

జర్నలిస్టుల విధినిర్వహణలో జోక్యం కలిగించుకొని బాహుక్కులు హరించడానికి రాజకీయపార్టీలు యత్నిస్తున్నాయని సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎన్ బి కోల్పే నేడొక పకటనలో ఆరోపించారు పత్రికా స్వాతంత్ర్యానికి విఘాతం కలిగించే ఇలాంటి చర్యలను మేము నిరసిస్తామని ఆయన అన్నారు

ఇకముందు పాత్రికేయులపై ఇలాంటి ఒత్తిడులు, బలప్రయోగాలకు పాల్పడకుండా అన్నిపార్టీల నాయకులు నడ్డం పడాయాన్ని పాటించాలని ఆయన కోరారు ఒకవేళ వసుత విధానాలే ఇక ముందుకూడా కొనసాగినట్లయితే దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులుచూస్తూ ఊరుకో లేరని శ్రీ కోల్పే హెచ్చరించారు

విజయవాడ వద్ద పైర్ల ఉత్పత్తి పరిశ్రమ స్థాపనకు చర్యలు

(ఆంధ్రభూమి వార్తినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 26

ఇటలీలోని సియెట్ టైర్లకంపెనీ సహకారంతో విజయవాడ మంగళగిరిమధ్య 16కోట రూపాయల పెట్టుబడిలో ఏర్పాటు చేసే పైర్ల ఉత్పత్తి కర్మాగారంపని ఆరు నెలలలో మొదలవుతుంది

ఈప్రాజెక్టు నివేదిక సిద్ధమయినదని పరిశ్రమల మంత్రి శ్రీజె వెంగళరావు నేడు పత్రికలవారికి తెలిపారు

ఇటలీలోని సియెట్ టైర్లకంపెనీతో సాంకేతిక సహకారానికి సంబంధించిన ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి ఆర్థిక శాఖ కార్యదర్శి ఎస్ రామేశన్ పరిశ్రమల శాఖ కార్యదర్శి అనిల్ జె తూర్కుగోదావరి జిల్లా కలెక్టరు వారి శాసనసభ్యుడు ఎ వి రెడ్డి ఈనెలాఖరులో ఇటలీ వెళుతున్నారని మంత్రి చెప్పారు

నగరంలో ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ ఏప్రిల్ 24

గరిష్ఠ ఉష్ణోగ్రత: 37 సెం. డి
కనీస ఉష్ణోగ్రత: 26 సెం డి

విదేశీ స్వయంనిర్ణయ హక్కు ప్రస్తావన పచ్చిస్వార్థపర చర్య

దేశసమగ్రతకు భంగంకలిగించే కార్యకలాపాలను సహించేదిలేదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (యు.ఎన్.ఐ)

"కాశ్మీర్ జాతి" తమ సహజ సిద్ధమైన స్వయం నిర్ణయాధికార హక్కును పొందించడానికి సర్వస్వం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నదని అఖిలపక్ష కమిటి అధ్యక్షుడు మౌలానా ఫారూఖ్ చేసిన పకటన అతి స్థానికం బాధ్యతా రహితం ఆక్షేపణీయం అని ప్రధాని ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో శ్రీ కె. ఎం. మధుకర్‌కు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు

ఫారూఖ్ గత మార్చి 31న శ్రీనగర్ జామియా మసీదులో చేసిన ప్రసంగంలో పైమాటన్నట్టు తెలిసినదని దేశసమగ్రతకు భంగకరమైన విచ్ఛిన్నకర కార్యకలాపాలను అంత మొందించడానికి ప్రభుత్వం సముచిత చర్యలుకొనగలదని ఆ మైనత్యునికి హామీ ఇచ్చారు.

ఇండియా-రష్యామధ్య విమాన సర్వీసుల హెచ్చింపునకుఒప్పందం

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 యు ఎన్ ఐ,

ఉభయదేశాలమధ్య వాణిజ్య ప్రాతిపదికపై విమాన సర్వీసులను హెచ్చించాలని సోవియట్ యూనియన్, భారతదేశం నిర్ణయించాయి ఈ మేరకు ఒక నియమావళిపై ఉభయదేశాలు నేడు సంతకాలు చేసాయి

సమాన ఆదాయాల సూత్రంపై ఇది ఆధారపడి ఉంటుంది.

విదేశత్వామ్ శాంతి చర్చలు నేడు తిరిగి ప్రారంభం

ప్రతిపాదనలకు అన్నివర్గాల అంగీకారం

పారిస్ ఏప్రిల్ 26 ఎఎఫ్పి)

వియత్నామ్ శాంతి చర్చలను రెండవ రోజు నుండి తిరిగి పారిస్‌లో ప్రారంభించడానికి అమెరికా దక్షిణ వియత్నామ్ ప్రభుత్వాలు చేసిన విజ్ఞప్తికి కమ్యూనిస్టు వియట్నామీయులు అంగీకరించినట్లు సమాచారం కమ్యూనిస్టులు ఇదివరకు ప్రతిపాదించిన యీ చర్చలు రేపు పారిస్‌లో జరుగుతున్నాయి

దక్షిణవియత్నామ్ ప్రభుత్వ ప్రతినిధి వర్గం నేడొక పకటనలో వియత్నామ్ పజల పాలమిక జాతీయ హక్కులను గౌరవించే విధంగా ఈ చర్చలు జరుపవలసినదిగా అమెరికా ప్రభుత్వాన్ని కోరామని వివరించారు

ఉత్తర వియత్నామ్‌కూడా రేపటి చర్చలలో పాల్గొంటుందని హనోయి పలనిధి వరం పకటించినది

దక్షిణవియత్నామ్ పోరాటంలో కమ్యూనిస్టు దళాలదే పైచేయిగాఉన్నట్లు ఒక పక్షం వారిలు వివరించగా ప్రతినిధి కొనాల్ శిగిర్ పారిస్ శాంతి చర్చలు రేపు తిరిగి పారంభం కానున్నట్లు పకటించారు దక్షిణ వియత్నామ్‌పై కమ్యూనిస్టుల తాజా దురాక్రమణ పరిశీలన చర్చనీయాంశం కాగలదని ఆయన అన్నారు

దక్షిణవియత్నామ్ విప్లవ ప్రభుత్వ ప్రతినిధులు చేసిన పకటనలో వియత్నామ్ పజల పాలమిక జాతీయ హక్కులను గౌరవించే విధంగా చర్చలు జరుపవలసినదిగా అమెరికా ప్రభుత్వాన్ని కోరామని వివరించారు

ఉత్తర వియత్నామ్‌కూడా రేపటి చర్చలలో పాల్గొంటుందని హనోయి పలనిధి వరం పకటించినది

దక్షిణవియత్నామ్‌తో అమెరికా రహస్య చర్చలు కూడా కొనసాగగలవనే హామీలభించినమీదటనేనగానీ వాటికంగీకరించారు శాంతి చర్చలు తిరిగి పారంభించడానికి అంగీకరించాయని అమెరికా వర్గాలవారు చెబుతున్నారు

రహస్య చర్చలు

ఉత్తరవియత్నామ్‌తో అమెరికా రహస్య చర్చలు కూడా కొనసాగగలవనే హామీలభించినమీదటనేనగానీ వాటికంగీకరించారు శాంతి చర్చలు తిరిగి పారంభించడానికి అంగీకరించాయని అమెరికా వర్గాలవారు చెబుతున్నారు

పారిస్‌లో ప్రదర్శనలు

వియత్నామ్ యుద్ధానికి విముక్తమ్‌లో అమెరికా విధానాలకు వ్యతిరేకంగా 48 నగరాల ఎదుట పారిస్‌లో నేడు భారీఎత్తున పదర్శనలు జరిగాయి

అమెరికాలోని వివిధ పటణాలలోను కూడా యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు జరిగి

(మిగతా 2వ పేజీలో)

కొత్తగూడెం విద్యుత్ కేంద్రం మూడవ దశ త్వరలో పూర్తి

(ఆంధ్రభూమి వార్తినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 26

ఆగనునెల ఆఖరువరకు కొత్తగూడెం విద్యుత్ కేంద్రంలో మూడవదశ నిర్మాణం పూర్తి అవుతుంది మూడవదశలో ఈ కర్మాగారం 110 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసేటంద

రాష్ట్రపరిశ్రమల మంత్రి జె వెంగళరావు నేడు ఏతికా విలేకరులకు ఈ సమాచారాన్ని వెలడిచేశారు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో ఏర్పడినకొరత తాత్కాలికమైనదే

(మిగతా 2వ పేజీలో)

పంచాంగం

గురువారం, ఏప్రిల్ 27

స్వస్తి శ్రీ చాంద్రమాన పరీధావి నామసంవత్సరం అధిక వైశాఖ శుక్ల పక్షము మధ్యాహ్నం గం 3-50 నిం॥ వరకు తదుపరి పూర్ణిమ రాత్రి గం 1-43నిం॥4 వరకు తర్వాత స్వాతి నక్షత్రం ఉదయం గం. 7-46 నిం॥ నుండి గం. 9-39 నిం॥ వరకు.

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకు, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు స్వీకృతులేవనకూ వ్యాపార సంబంధ విషయములకు, గృహనవనిర్మాణమందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలుచేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకు స్వీకృతులేవనకూ, బహిరంగ సభలకూ, శుభము.

వ్యాపార రంగము:- వెండిబంగారములు, పొగాకు షేరు ధర హెచ్చును మూలిక. మూలిగింజలు. పత్తి. జనవనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 27 ఏప్రిల్ 1972

విదేశీద్రవ్య "విషకన్య" లీలలు—(2)

ఇటీవలి ఎన్నికల సమయంలో కొన్ని రాజకీయ పార్టీలకూ, కొంద రభ్యర్థులకూ విదేశీ ద్రవ్యసహాయం ధారాళంగా లభించినట్లు దేశం నలుమూలలనుండీ విమర్శలూ, అభియోగాలూ, వినిపించాయి:- బోలెడు దాలలాలు కనిపించాయని బాధ్యత తెలిసినవారు పిర్యాదు చేశారు:- ప్రభావం కనిపిస్తుందిగాని రుజువు చేయడం అసాధ్యం- ప్రత్యక్ష ప్రమాణాలు దొరకవు:- ఇచ్చిన వాళ్లూ, పుచ్చుకున్న వాళ్లూ, అరితెరిన ఘటాలు:- కిటుకులన్నీ తెలిసిన కళాకారులు:- అంచేత నిజానిజాలు గ్రహించడానికి అనుమాన ప్రమాణాల మీద ఆధార పడాలి:- అనుమాన ప్రమాణాన్ని తిరస్కరించడానికి వీలేదు.

విమర్శల జోరు ఎక్కువయేసరికి ప్రధాని శ్రీమతి గాంధీగారు తప్పనిసరిగా కదిలారు:- ఉపేక్షించడం ఎలా?- ఉపేక్షాభావం పోలెడన్ని అపోహలకు దారితీస్తుంది:- దర్యాప్తుచేసి నివేదిక వంపించవలసిందని "సెంట్రల్ ఇంటలిజెన్సు"ను [రాజకీయవిభాగం సి.ఐ.డి శాఖ] ఆదేశించారు:- ఇంటలిజెన్సు అధికారులు యథాశక్తిగా "కూపీ"లు లాగి. రిపోర్టు తయారు చేశారు:- అందులో ఏ ముందో శ్రీమతి గాంధీ వెల్లడించలేదు గాని. [ఇంటలిజెన్సు రిపోర్టులను రహస్యంగా ఉంచకపోతే వాటి మూలప్రయోజనమే దెబ్బతింటుంది] విమర్శలలో, ఆరోపణలలో, కొంతవరకూ యథార్థం ఉందని ప్రధాని విశ్వసించినటు కనబడుతున్నది.

— అందుకే బిట్టు రూపొందించారు:- శాసనం చేస్తున్నారు.

విదేశీ ద్రవ్యప్రభావం రాజకీయరంగంలో పొడచూపించినకొద్దీ శ్రీమతి గాంధీగారు వెంటనే వెళ్ళొన్నారు:- లేకపోతే ఇప్పటికైనా కదిలేవారా:- తక్కిన రంగాలలో దళారుల నుండి ఎంత భీభత్సం జరుగుతున్నా పట్టించుకున్నారా?

ఎన్నికల సమయంలో రాజకీయపార్టీ ప్రతినిధి తన శత్రువుపాల మీద రెప్పవాల్చకుండా నిఘావేసింది కనుక, పోటీచేసిన అభ్యర్థులు తమ ప్రత్యర్థులను అనుక్షణమూ కంటి కనిపెట్టారు కనుక, కదలిన ఎన్నికలు "సంతుల సమరం" వంధాలో నడిచాయి కనుక. ఒకరి గుట్టుమట్టులు యింకొకరు కనిగా బైటకు లాగారు:- విదేశీ ద్రవ్య ప్రభావం సమస్య రచ్చకెక్కింది.

సుమారు యిరవై సంవత్సరాల నుండి సంపన్న పశ్చిమ రాజ్యాలూ, రష్యా, అమెరికా జపాన్, మన ప్రభుత్వానికి రుణ సహాయం అందిస్తున్నాయి:- వస్తురూపంలో సాయంచేస్తున్నాయి:- ప్రపంచ బ్యాంక్ నుండీ, అంతర్జాతీయ ద్రవ్యనిధినుండీ దీర్ఘకాలిక రుణాలు తీసుకుంటున్నాము.

అవన్నీ ప్రభుత్వ స్థాయిలో నడుస్తున్న లావాదేవీలు:- వాటి వలకూడా జాతీయ జీవనరంగంలో బహుళ కల్మషాలు ప్రవేశించాయి:- ఐతే, ప్రస్తుతం విమర్శకు వచ్చినదీ శాసనం ద్వారా నిరోధించడానికి ప్రయత్నిస్తున్నదీ. యీ బాపతు విదేశీ ద్రవ్యం కాదు:- తేడా గమనించాలి.

కొన్ని విదేశాలున్నాయి:- అమెరికా, రష్యా, చైనా, పశ్చిమ జర్మనీ. తూర్పుజర్మనీ, బ్రిటన్, ఉత్తర కొరియా,-మొదలైనవి:- యీ రాజ్యాలన్నీ మన రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో తమప్రభావాన్ని ప్రవేశపెట్టడానికి యత్నిస్తున్నాయి:- వీటిలో బ్రిటిష్‌దేశాన్ని దాదాపు మినహాయించవచ్చును:- తూర్పు పశ్చిమ జర్మనీలూ, ఉత్తరకొరియా, వాటి జోక్యం చాలా పరిమితం:- వాటి కోర్కెలు చిన్నవి:- అంతమేరకే అవి ధనం వెచ్చిస్తున్నాయి.

అమెరికా రష్యా, చైనా,- అగ్రరాజ్యాలు మూడు చాలా భారీయెత్తున మనదేశంలో గడుసు కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి:- తమ ప్రాబల్యాన్ని గట్టిగా నెలకొల్పడానికి యత్నిస్తున్నాయి:- చేతికి ఎముకలేకుండా ధనం వెదజిమ్ముతున్నాయి:- చైనా నియంతలు కేవలం విద్రోహ చర్యలు పురిగొల్పడానికీ, అరాచకాన్ని సృష్టించడానికీ మాత్రమే డబ్బు ఖర్చుపెట్టి తమ ఏజెంట్లను సృష్టించి ప్రోత్సహిస్తున్నారు:- మన దేశంలో చైనా పంచమాంగ దళాలు చాలా ఉన్నాయి:- వాటికి కోట్లమీద ధనం అందుతున్నది:- వాటి కార్యకలాపాలన్నీ పరమ రహస్యం:- చైనా పంచమాంగ దళాలేవో రాజకీయ ఓనమాలు చదివిన వారందరికీ తెలుసును:- అలాంటి దళాలేకాక, పైకి అమాయకంగా కనిపించే ముఠాలు కొన్ని నిగూఢంగా చైనా ఏజెంట్లవలె వ్యవహరిస్తున్నాయి.

ఇక రష్యా సంగతి:- రష్యా కార్యకలాపాలు చాలావరకూ బాహాటం:- పోనీ, సగభాగం అనుకుందాము:- తక్కిన భాగం రహస్యం:- మితవాద కమ్యూనిస్టుపార్టీకి. రష్యా అధికారవర్గాలకూ, బలీయమైన లంకెలున్నాయని అందరికీ తెలుసును:- కమ్యూనిస్టు పార్టీ వారందరూ తరుచు రష్యా సందర్శించి వస్తూంటారు:- మామూలు వైద్య చికిత్సకోసమైనాసరే, రష్యా వెళ్ళవలసిందే: తప్పదు.

ఇండియా—రష్యా మైత్రీ సంఘాలున్నాయి:- సాంస్కృతిక సంఘాలున్నాయి:- కోట్లకొలదీ రూపాయిలు ఖరీదుచేసే గ్రంథాలు [ఇంగ్లీషు భాషలో ప్రచురించినవి] రష్యా నుండి మన దేశానికి దిగుమతి అవుతూంటాయి:- వాటికి దేశంలో గిరాకీ ఎక్కువ:- వాటి విక్రయం హక్కులు కొందరికే గుత్తకిస్తారు:- వ్యక్తులపేర కాకపోవచ్చును:- ఐనా తేడా ఏమిటి?- అలాగే రష్యన్ చలన చిత్రాలు సత్కృతుగా మనదేశంలో థియేటర్లు ప్రదర్శిస్తూంటాయి:- పుస్తకాల విక్రయం, సినిమాల ప్రదర్శన - వాటిద్వారా సమకూడే ధనం వ్యాపార పద్ధతిలో రష్యాకు బట్వాడా అవుతున్నదా?- లేక ప్రత్యేకమైన ఒప్పందాలద్వారా ఇక్కడే ఖర్చవుతున్నదా?

ఇవికాక శాంతి బహుమతులున్నాయి:- సాహిత్య బహుమతులున్నాయి:- "సోవియట్ భూమి" పత్రిక వార్షిక బహుమానాలున్నాయి:- జాబితా చాలా పెద్దది:- ఇలాంటి వాటిద్వారా మన దేశంలో తనకు కావలసిన ప్రయోజనాలను రష్యా అవలీలగా సాధించుకుంటున్నది:- మేధావివర్గాలలోనూ, విద్యావంతులలోనూ రాజకీయ వ్యవహారాలలోనూ, రష్యన్ ప్రాబల్యం విస్తరింప చేయడానికి యివన్నీ సాధనాలు.

— ఇవేకాక, పరమ రహస్య కార్యకలాపాలకోసం అతి రహస్యంగా బోలెడంత డబ్బు రష్యా ఖర్చు పెడుతుంది

ఐతే- ఏమాటకామాటే చెప్పాలి:- మన రాజకీయ [ప్రభుత్వ స్థాయిమినహాయిస్తే] ఆర్థిక, సాంస్కృతిక, వ్యాపార, వాణిజ్యేతర రంగాలలో రష్యా జోక్యం చాలా తక్కువ:- అంతవరకూ అంగీకరించాలి:- సరే, ఉన్నంతమేరకైనా, రష్యా ప్రభావం చవకబారు రకానిది కాదు:- సాంఘిక నైతిక విలువలను తారుమారుచెయ్యడం లేదు:- అమెరికా "శాంతి దళం వలంటీర్లు"వలె రష్యన్ పౌరులు ఇక్కడకు వచ్చి, మన గ్రామాలోనూ, యిళ్లల్లోనూ దూరి నానా ఖంగాళీ చెయ్యడంలేదు:- కనీస విలువలను పాటిస్తున్నారు:- కొంద రభ్యుదయ రాజకీయ నాయకులకు- నాయకురాండ్రకూ రహస్యంగా భూరి విరాళాలిచ్చి, పత్రికలు వగైరా స్థాపించవలసిరావడం మెచ్చుకోదగిన ప్రవర్తన కాదుగాని, న్యూఢిల్లీ మహానగరంలో విదేశాలకు అమ్ముడుపోయే మహామహులెందరో ఉన్నారు:- అంతకంటె ఎక్కువ మందిని అమెరికా కొనివేసింది:- అమెరికా జాతీయయత్నంగా నడిపినున్న మఠాలూ, పీఠాలూ, ఇన్నీ అన్నీ కావు:- వాళ్ళ అజ్ఞానం అపారం:- అహంకారం అనంతం:- జాతీయ జీవన రంగాన్ని విషపూరితం చేస్తున్నారు.

పాక్‌కు అమెరికా తిరిగి ఆయుధాలు సరఫరా చేస్తే శాంతికి చుప్పు

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (యు ఎన్. ఐ)

పాకిస్తాన్‌కు ప్రత్యక్షంగానీ లేక పరోక్షంగానీ తిరిగి ఆయుధాలు సరఫరా చేసే దానిని తీవ్ర చర్యగా భావిస్తామని విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో అమెరికాను హెచ్చరించారు

"ఉపఖండంలో శాంతికి భంగం కల్గించే దుకు అమెరికా కారణాలని సాగించే చర్యగా దీనిని భారతదేశం పరిగణిస్తగలదని" ఆయన స్పష్టం చేశారు

విదేశాంగ శాఖ పద్దుపై చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు

"పాకిస్తాన్‌కు తిరిగి ఆయుధాలు సరఫరా చేసే ఉద్రిక్తత పెరిగి శాశ్వత పరిష్కారంసాధనకు విఘాతం ఏర్పడుతుంది" అని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు

భారత పాకిస్తాన్‌ల వత్యేక దూతల మధ్య నేడు మ్యూరీలో పాంచజన్యమైన చర్చలను పసాయించి భారతదేశం మైత్రీ భావంతో చర్చలను పొరబిలిచినదని ఆయన చెప్పారు

"స్నేహభావం అనేది ఇరువైపుల నుండి ఉండాలి మనస్నేహ భావాన్ని కుట్లో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం" అని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

ఇండియా బంగాదేశ్ పాకిస్తాన్ దేశాలు మూడూ తమ 70 కోట్ల ప్రజల వయోజనాల కోసం శాంతి స్నేహ సహకారంతో కలసి పనిచేసే రోజు వస్తుందని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు

మరోసారి యుద్ధం అనేది లేకుండా ఉండే నిమిత్తం మౌలికమైన వివాదాలను చిన్న సమస్యలను కూడా పాకిస్తాన్‌తో చర్చలద్వారా పరిష్కరించు కోవాలని భారతదేశం దృఢ సంకల్పంతో ఉన్నదని ఆయన స్పష్టం చేశారు.

అసలు సమస్యలను అలా వదిలేసి చిన్న సమస్యలను పరిష్కరించు కోవడం సరైన పద్ధతి కాదనీ ఆయన అన్నారు

ఉభయదేశాల వ్యవహారాలలో మరో దేశం జోక్యం చేసుకోవడం లేక సమస్యలను సమితికి నివేదించడం ద్వారా అవి ఇంకా పెరుగుతాయేగాని తగ్గవని గత అనుభవ ద్వారా రుజువైనదని ఆయన అన్నారు

భారత పాకిస్తాన్‌ల మధ్య ప్రధాన సమస్యల పరిష్కారంలో బంగాదేశ్ కూడా ఒక పార్టీగా ఉంటుందని ఆయన అన్నారు

నేడు కూడా విజయవాడ ఎల్. ఐ. సి సిబ్బంది ప్రదర్శన

విజయవాడ, ఏప్రిల్ 26 (పి.టి.ఐ)

జీవిత బీమా కార్పొరేషన్ విజయవాడ శాఖ కార్యాలయం సిబ్బంది నేడు తమ కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపారు

నిన్న ఒక రోజు లాంఛనంగా జేసిన సమ్మెను విచ్ఛిన్నంచేయడానికి కలకతాలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు జేసిన యత్నాలపట్ల నిరసనగా ఇక్కడి సిబ్బంది నేడు నిరసన ప్రదర్శన జరిపారు

బ్లాక్ మార్కెట్‌లో స్కూటర్ల విక్రయంపై ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (యు ఎన్.ఐ)

స్కూటర్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్న సంఘటనలు పర్యవసాన దృష్టికి ఒక్కటికూడా రాలేదని పారిశ్రామికాభివృద్ధిశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సిద్దేశ్వర ప్రసాద్, శ్రీ యు తులు వంపనీగౌడ్, ఈశ్వర్ బొదరి ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ లోక్‌సభలో చెప్పారు.

స్కూటర్లు కొనుగోలు చేయదలచిన వారు ప్రభుత్వం నిర్ణయించిన ధానికంటె హెచ్చు ధర చెల్లించవలసిన అవసరమేమీ లేదని మంత్రి అన్నారు

ప్రస్తుత స్కూటర్ పంపిణీ విధానాన్ని సవరించవలసిన అవసరంలేదని ఆయన స్పష్టం చేశారు.

ఇస్మాయిల్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

వారా ఆలస్యంగా రాత్రిపూట పొద్దుపోయాక తరువాత హైదరాబాద్ చేరుకున్నది

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలనుగూర్చి తన పూర్తి నివేదికను ఎ ఐ సి సికి సమర్పించినందువల్ల ప్రస్తుతానికి సస్పెన్షను బహిష్కరణలు అవసరమవుతాయని శ్రీ ఇస్మాయిల్ చెప్పారు

తన నివేదికలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, ఎ ఐ, సి సి దీనిని పరిశీలించగలదని ఆయన చెప్పారు.

ఈనెల 23వ తేదీన ఢిల్లీ వెళ్ళిన శ్రీ ఇస్మాయిల్ కాంగ్రెస్ నాయకులందరినీ కలుసుకున్నారు రావ్‌లో కాంగ్రెస్ నాయకుల సస్పెన్షనకు దారితీసిన సంఘటనలుగూర్చి వారికి వివరించానని నేడు పత్రికా ఇందిరాగాంధీనికలుసుకొని అమెకు తన నివేదిక సమర్పించానని ఆయన చెప్పారు నేను చెప్పినదానితో ఆమె సంతృప్తి పడారనే అనుకుంటున్నాను అని ఆయన అన్నారు

సస్పెన్షన్ విషయంలో తప్పకు, ముఖ్యమంత్రికి మధ్య భేదాలు ఉన్నట్టు ఢిల్లీ వర్గాలవారు భావిస్తున్నారని శ్రీ నరసింహారావుతో తనకు "ఈ చర్యల" విషయంలో విభేదాలు లేవని వివరించి చెప్పానని అన్నారు ఏప్రిల్ 6వ తేదీన శ్రీ నరసింహారావుతో తాను చర్చించానని పేర్కొనడమని ఆయన సలహా ఇచ్చారని శ్రీ ఇస్మాయిల్ అన్నారు

ఎప్పే 15—20 రోజులలో దర్యాప్తు పూర్తి అయేయవలసినదిగా ఏ ఐ సి సి నిర్దేశించిందని ఆయన చెప్పారు

స్థానిక పరిశ్రమల నుండి సరుకు కొనాలని రైల్వేలకు రాష్ట్ర ప్రభుత్వం సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 26

రైల్వేలకు అవసరమైన సామగ్రిని స్థానిక పరిశ్రమలు ఎంతవరకు సమకూర్చగలవో పరిశీలించే నిమిత్తం రైల్వే అధికారుల బృందం నాలుగైదు రోజులలో ఇక్కడకు రానున్నది

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ జె వెంగళరావు ఈ విషయం పత్రికా విలేకరులకు తెలియజేసారు.

తమకు కావలసిన సామగ్రిని స్థానిక పరిశ్రమలనుండి కొనుగోలు చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రైల్వేలకు కేంద్ర ప్రభుత్వం శ్రీందఉన్న ఇతర సంస్థలకు లేఖలు వ్రాసినదని మంత్రి చెప్పారు. ఇందువల్ల స్థానిక పరిశ్రమల ఉత్పత్తి గణనీయ స్థాయికి చేరుకోగలదని ఆ లేఖలలో వివరించినట్లు ఆయన తెలిపారు

ప్రభుత్వ రంగంలోని రిఫ్రిక్ ఫోర్జింగ్ పంపెనీ ఇప్పుడు తన ఉత్పత్తి శక్తిలో కేవలం 35 శాతం వరకే పనిచేస్తున్నదని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు ఉత్పత్తులకు గిరాకీలేనందున మిగతా 65 శాతం ఉత్పత్తి శక్తి వృథాగా పోతున్నదని ఆయన వివరించారు

రైల్వేలు రిఫ్రిక్ ఫోర్జింగ్ కంపెనీలో తయారైన సామగ్రిలో కొంత భాగాన్ని ఖరీదు చేస్తున్నట్లు మంత్రి తెలియజేసారు

కొత్తగూడెం విద్యుత్ కేంద్రం

(1వ పేజీ తరువాయి)

లికమైనదని అందువల్ల నిధులు సిద్ధంచేసి పని చేసే వరకు కేటాయించ మంత్రి తెలిపారు

ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పుడు 100 మెగావాట్ల విద్యుత్ కొరత ఉన్నదని శ్రీ వెంగళరావు తెలిపారు

విద్యుచ్ఛక్తి కొరతకలం పరిశ్రమలపై పడుతున్న ప్రభావాన్నిగురించి విద్యుచ్ఛక్తి శాఖ ఎంక్వయిరీకమిటీ పరిశ్రమల యజమానుల ప్రతినిధుల సమావేశంలో చర్చించారని రాష్ట్ర పరిశ్రమల మంత్రి సూచించారు

నేడు తిరిగి పారిస్ చర్చలు ప్రారంభం

(1వ పేజీ తరువాయి)

నట్టు వార్తలు అందాయి

వియత్నాంగ్ ప్రతినిధి ప్రకటన

దక్షిణ వియత్నామ్‌లోని పెద్ద నగరాలను ఆక్రమించుకోవడం ప్రస్తుత పోరాట లక్ష్యం కాదని దక్షిణవియత్నామ్ ఆంతరంగికంగా తీసుకుంటారనడమే యీపోరాటం వదాన లక్ష్యమని వియత్నాంగ్ ప్రతినిధి నేడిక్కడ ప్రకటనలో వివరించారు.

ఈ విషయంలో నిక్సన్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం సాగిస్తున్నదని ఆయన అన్నారు

సైగాన్‌ల ప్రకటన

సైగాన్, ఏప్రిల్ 26 (ఎ.ఎఫ్.పి)

పారిస్‌లో రేపు తిరిగి శాంతి చర్చలు పారంభించబోవే "కమ్యూనిస్ట్ ప్రతిపాదన"ను దక్షిణవియత్నామ్ అమెరికా ప్రభుత్వాలు అమోదించివట్ట విదేశీవ్యవహారాల మంత్రిత్వశాఖ నేడు ఇక్కడ ప్రకటించినది

శాంతియుతమార్గంలో సమస్యను పరిష్కరించుకోవడానికి చిత్తశుద్ధితో చర్చలు జరపాలని సైగాన్ ప్రభుత్వం ఒక పంతు పెట్టింది.

ప్రస్తుతం జరుగుతున్న కమ్యూనిస్ట్ బలాలదాడి ప్రారంభం కావడానికి వారం రోజుల ముందు అంటే మార్చి 28వతేదీన అమెరికా బహిష్కరించడంతో శాంతి చర్చలు నిలిచిపోయాయి.

వాలుగుబారాల తరువాత నేడు దక్షిణ వియత్నామ్ అంతటా పోరాటానికి సంబంధించి పొరపాట్లుగా సైగాన్ ప్రభుత్వ వ్యతిరేకబలాల దేశంలోకి పోయినది అంతేకాక, దక్షిణ వియత్నామ్ మధ్య ప్రాంతంలోని ప్రధాన నగరమైన కాంటమ్ కమ్యూనిస్టుబలాల వశమయే పరిస్థితి ఏర్పడింది.

"దక్షిణ వియత్నామ్‌పై ఈ నెలారంభంలో ఉత్తరవియత్నామ్ అరంభించిన దాడిని విరమించవలెయడానికి ఉద్దేశించిన చర్యలపై" జరిగిన సమావేశంలో చర్చలుగా లనేది అమెరికా వెలువరించి వాషింగటన్‌లో వైట్‌హౌస్ ప్రతినిధి ఈచర్చలకు అమోదాన్ని ప్రకటించినా తెలిపారు.

వియత్నామ్ యుద్ధవిరమణవల్ల పర్యవసించి నిక్సన్ మాస్కోచర్చలకుపైపడేప్రభావాలను గురించి సోవియట్ నాయకులతో చర్చలుజరిపి మాస్కోనుండి కిసింజర్ తిరిగివచ్చిన అనంతరం ఆ ప్రకటన వెలువడింది

అమెరికా ప్రభుత్వ అధికారులతో ఏకీభవించి ఈచర్చల ప్రతిపాదననుఆమోదిస్తున్నామనీ శాంతి తమరంగంలో పరిష్కార సాధనకు అనువుగా ఎదురవుతున్న చిత్తశుద్ధితో చర్చలు జరగాలనే ఉద్దేశ్యంతోనే ఆ చర్చలకు అంగీకరించామని సైగాన్ ప్రభుత్వం తన ప్రకటనలో తెలిపినది

దక్షిణ వియత్నామ్‌పై దాడి విరమించడంద్వారా ఎదుటిపక్షం తన నంకల్పాన్ని ప్రదర్శించాలనుకూడా సైగాన్ తన ప్రకటనలో పేర్కొన్నది.

ఉత్తర వియత్నామ్‌పై విమానదాడుల నిలివేతకు దారితీసిన 1968వ సంవత్సరపు ఒప్పందాన్ని హనోయ్ ఉల్లంఘించినంతకాలం ఉత్తర వియత్నామ్‌లోని సైనిక లక్ష్యాలపై దాడులు జరపడంతోసహా అవసరమైన సైనికచర్యలు తీసుకొనగలమని వైట్‌హౌస్ ప్రతినిధి తెలిపారు

రైలు ప్రమాదం

(1వ పేజీ తరువాయి)

పలిలో చేర్చారు గాయపడినవారిలో నలుగురు రైల్వే ఉద్యోగులు ఉన్నారు.

ఇంజన్ డ్రైవర్, హెల్పర్ స్వల్ప గాయాలతో బయటపడినారు

ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రైల్వే మంత్రి ప్రగాఢమైన సానుభూతి తెలుపుతూ సందేశం పంపించారు.

మైసూరు గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా తమసంతాపాన్ని ప్రకటించారు.

శ్రీ పానుమంతయ్య తమ కార్యక్రమాలను రద్దుచేసుకొని అనంతపురంలోనే ఉండిపోయారు.

ఈ ప్రమాదంవల్ల నిలిచిపోయిన రైళ్ళ రాకపోకలను నేటి సాయంకాలం 4-30 నుండి పునరుద్ధరించారు.

నేటి వేకుజామున 3 గంటలకు ఈ ప్రమాదం సంభవించినది.

ప్రమాదంపై దర్యాప్తు జరుగుతున్నట్టు దక్షిణరైల్వే ప్రకటించినది

మృతుల కుటుంబాలకు గాయపడిన వారికి వెంటనే ఆర్థికసహాయం అందజేశారు.

క్రీడాభూమి

రంజీట్రాఫీ తిరిగి బొంబాయి కైవసం

బొంబాయి. ఏప్రిల్ 26 (పి.టి ఐ; యు ఎన్ ఐ)

రంజీట్రాఫీని బొంబాయి వరుసగా 14వ సారి గెల్చుకున్నది 38 సంవత్సరాల కితం ఈ ట్రాఫీని పారంభించినప్పటి నుండీ బొంబాయి దీనిని గెల్చుకోవడం ఇది 15వ సారి.

నేడు పెనల్స్‌లో బెంగాల్‌పై బొంబాయి విజయానికి స్పిన్‌బౌలర్ పిఛాల్కర్ అద్భుతమైన ప్రతిభే కారణం అతడు బెంగాల్ రెండవ ఇన్నింగ్స్‌లో 49 పరుగులకు ఆరువికెట్లు సాధించాడు

బెంగాల్ బొంబాయిని 241 పరుగుల తేడాతో ఓడించింది నిన్న సాయంకాలం ఆట విరామ సమయానికి రెండవ ఇన్నింగ్సులో ఒక వికెట్ కూడా నష్టపోకుండా 31 పరుగులు చేసిన బెంగాల్ జట్టు నేటి ఉదయం పిఛాల్కర్ బౌలింగ్ దాడికి తట్టుకోలేక పోయింది.

త్వరత్వరగా వికెట్లు కోల్పోయి చివరకు లంచ్ విరామసమయానికి 15 నిముషాలు ముందుగానే 106 పరుగులకు ఆలౌట్ అయింది

బెంగాల్ ఇంతవరకు కేవలం ఒక్కసారి మాత్రమే (1938-39) ఈ ట్రాఫీని గెల్చుకున్నది బెంగాల్ కెప్టన్‌గా రావడము ఇది ఏడవసారి

స్కోరు వివరాలు:

బొంబాయి మొదటి ఇన్నింగ్స్: 317

బెంగాల్ మొదటి ఇన్నింగ్స్: 279

బొంబాయి రెండవ ఇన్నింగ్స్: 254

బెంగాల్ రెండవ ఇన్నింగ్స్:

చౌధురి హాట్ వికెట్ బి పిఛాల్కర్ 20, గోపాల్‌బోస్ బి ఇస్మాయిల్ 15 వైల్ సి గవాస్కర్ బి ఇస్మాయిల్ 15, గంగోపాధ్యాయ సి గవాస్కర్ బి పిఛాల్కర్ 4 అంబర్‌రాయ్ సి వడేకర్ బి పిఛాల్కర్ గోస్వామి బి రిగే 5. జీజీభాయి సి రిగే బి పిఛాల్కర్ 0 గుహ ఎల్‌బిడబ్ల్యు హజారే బి పిఛాల్కర్ 10 దోవ సి సిల్వర్‌టూట్ బి పిఛాల్కర్ 6 సర్కార్ నాట్ ఔట్ 6. చక్రవర్తి సి హజారే బి రిగే 4 ఎక్స్‌ట్రాలు 8 మొత్తం 106 పరుగులకు ఆలౌట్.

వికెట్ పతనం: 1-25 2-49, 3-66 4-68, 5-80 6-80. 7-80 8-86, 9-97.

బౌలింగ్: ఇస్మాయిల్ 14-4-18-2

నాయక్ 8-0-11-0 పిఛాల్కర్ 16-6-48-6 రిగే 5 4-1-22-2

రెండవ ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ ఎట్టి నష్టం లేకుండా 51 పరుగులు

పోర్ట్ ఆఫ్ స్పెయిన్ ఏప్రిల్ 26 (ఎ పి)

వెస్టిండీస్‌తో ఐదవ టెస్టులో న్యూజిలాండ్ తన రెండవ ఇన్నింగ్స్‌లో నిన్న సాయంకాలం ఐదవరోజు ఆట ఆడ వేళ సమయానికి ఒక వికెట్ నష్టపోకుండా 51 పరుగులుచేసింది. విజయసాధనకు న్యూజిలాండ్ ఇంకా 250 పరుగులు చేయవలసి ఉన్నది నేడు ఆట చివరిరోజు

స్కోరు వివరాలు వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ 366 రెండవ ఇన్నింగ్స్ 194 న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్ 162 రెండవ ఇన్నింగ్స్ ఒక వికెట్ నష్టపోకుండా 51

తుంటి ఎముకను పూర్తిగా తొలగించి కొత్తది అతికే ఆపరేషన్

బాన్, ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)

పశ్చిమ జర్మనీ నిర్జీవమైన ఒక యువకుని తుంటిని మొత్తంగా తొలగించి ఒక మరణించిన వ్యక్తి తుంటిని అతనికి అమర్చారు.

బాన్ యూనివర్సిటీ శస్త్రచికిత్స విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గెంటల్ థామస్ నాయకత్వాన డాక్టర్ల బృందం ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించి. తుంటిగూడు మొత్తాన్ని మార్చివేసారు

లోగడ తుంటి ఎముకలో కొంత భాగాన్ని మాత్రమే తొలగించి కృత్రిమ అవయవాన్ని అమర్చుతూ వచ్చారు కాని ఇప్పుడు తుంటిని మొత్తంగా తొలగించి మరోవ్యక్తి తుంటిని తీసుకొని వచ్చి అతకడానికి వీలవుతున్నదనిని డాక్టర్ థామస్ చెప్పారు

రోడ్డు ప్రమాదాలలో పెక్కుమందికి తుంటి పూర్తిగా దెబ్బతిటం ఉన్నది. కాబట్టి ఇప్పుడు ఈ ఆపరేషన్ ద్వారా మొత్తంగా వేరే వ్యక్తి తుంటిని తీసుకొనివచ్చి అమర్చడానికి అవకాశం ఉంటుంది

తుంటి ఎముకను మూడునెలలవరకు భద్రపర్చివచ్చని డాక్టర్ థామస్ చెప్పారు

సికిందరాబాద్ రేట్ పేయర్స్ అసోసియేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 26

సికిందరాబాద్ టాక్స్‌పేయర్ సమావేశం నిన్న రేతిమేంటలీలజజాలలో సికిందర్స్ వెల్ఫేర్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఎస్. ఆనార్సన్ అధ్యక్షతన జరిగినది.

నగరకార్పొరేషన్ అధికారులు ఇళ్ళ పన్నులు మదింపుచేస్తున్న పద్ధతిని శ్రీ ఎస్. రాములు విమర్శించారు. దర్జాలీత్యాను ఆందోళనలద్వారాను యీ పన్నుల హెచ్చింపును వ్యతిరేకించాలని ఆయన అన్నారు.

శ్రీ ఎస్ జనార్దనమాటాడుతూ న్యాయం జేకూరేవరకు పోరాటం కొనసాగింపా, సికిందరాబాద్ టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ఏర్పాటుచేసి యీ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ ఎం రాములు ఉపాధ్యక్షులు శ్రీ పి పెంటయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ జనార్దన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి ఎస్ రామ్‌చందర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ బి: డేవిడ్ కోశాధికారి శ్రీ ఎ. రామయ్య సలహాదారు శ్రీ జి ఎం. ఆంజయ్య

ఆజాద్ హింద్ ఫౌజ్ యోధులకు సహాయం

లోక్‌సభలో ప్రధాని హామీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)

ప్రస్తుత పథకాలద్వారా వయోజనం లభించని ఆజాద్‌హిందీఫౌజు యోధులకు సహాయం అందజేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిర నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు. మహాత్మాగాంధీ పిలుపుపై బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిపి తమ భూములను కోల్పోయిన జాతీయోద్యమకారులకు సహాయం విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని ప్రధాని చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు సమర్ గుహ, కిరిక్ అరాన్‌ల అనుబంధ ప్రశ్నలకు సమాధానం సందర్భంలో జోక్యం చేసుకుంటూ ఆమె పైవిధంగా పేర్కొన్నారు

వీరోచితులైన జాతీయోద్యమకారులకు సహాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని కూడా ప్రధాని చెప్పారు.

జనవాక్యం

డిగ్రీ పరీక్షా ఫలితాలు

అయ్యా!

గత సంవత్సరము డిశంబర్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం బి ఏ, బి ఎస్

వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో అలజడి

పాక్ సమగ్రతను కాపాడాలని ఇద్దరు మంత్రుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (పి.టి.ఐ)

పాకిస్తాన్‌లో అత్యవసర పరిస్థితి కొనసాగినా వాయువ్యసరిహద్దు రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటుచేయనందుకు పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీయెత్తున వస్తున్న విమర్శల దృష్ట్యా ప్రజాస్వామ్యాన్ని అనుకూలంగా తీర్చివేయాలని ఇద్దరుమంత్రులు హుటాహుటిన పెషావర్‌కు బయలుదేరివెళ్లారు

అత్యవసర పరిస్థితి కొనసాగింపు, దేశ రక్షణకోసం అవసరమని పాకిస్తాని మంత్రులు ఖాన్‌అబ్దుల్ ఖయ్యూమ్‌ఖాన్ మోలానాకౌసర్‌నియాజీ పెషావర్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

ఖాన్‌అబ్దుల్ ఖయ్యూమ్‌ఖాన్ ముస్లిం లీగ్‌లో ఒక వర్గ నికినాయకుడు పెషిడెంట్ భుట్టో ఇటీవల అతనిని హోమ్‌మంత్రిగా నియమించారు

"పాకిస్తాన్‌లో నగం భారతదేశ అక్రమణలో ఉంది భారత సైనికులు పాక్ సరిహద్దులలో పొంచిచూస్తున్నాయి. పాక్ యుద్ధ ఖైదీలు ఇంకా స్వదేశానికి రావలసి ఉన్నది పాకిస్తాన్ రక్షణకు, ఇస్లామ్ రక్షణకు జాతీయ సమైక్యతకు అవసరం" అంటూ ఖయ్యూమ్‌ఖాన్ వ్యాఖ్యానించారు

పేములవాడ సమితిలో మరికొన్ని హరిజన కాలనీలు

(ఆంధ్రభూమి విలేకరి)

పేములవాడ, ఏప్రిల్ 26

పేములవాడ పంచాయితీ సమితిలో మరికొన్ని హరిజన కాలనీల నిర్మాణానికి అనువైన స్థలాల గుర్తింపు పేములవాడ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పి హెచ్ భగవంతరావు, పేములవాడ ఎమ్మెల్యే శ్రీ త్రిలోచన్ ఈ నెల 22 వ తేదీన సమితిలోని అమ్మాపురం, నల్లాంద, సర్వాయిపూర్ మొదలైన గ్రామాలు పర్యటించారు

హరిజన కాలనీల కెన్నలాల ఎంపికతో బాటు హరిజనులు తాము గృహాలను నిర్మించుకొనేందుకు చూపే ఉత్సాహాన్ని కూడా ప్రధానంగా పరిశీలించారు

ఈ గృహ నిర్మాణాలు కంటాక్టర్లచే కాకుండా బిడిఓ పర్యవేక్షణలో నిర్మించబడతాయి పునాది త్రవ్వడం మొదలైన భిన్న పనులు సంబంధిత హరిజనులే స్వయంగా చేయవలసి ఉండటం ఈ పథకం ముఖ్యాంశం.

పరారైన ఇద్దరు పాక్ యుద్ధఖైదీల అరెస్టు

వెరలీ, ఏప్రిల్ 26 (పి.టి.ఐ)

ఇక్కడఉన్న ఒక శిబిరంనుండి కొనిరోజుల్లక్రితం తప్పించుకొనిపోయిన ఇద్దరు పాకిస్తానీ యుద్ధఖైదీలను భారత-పాక్ సరిహద్దుల సమీపంలో తిరిగి మొన్నఅరెస్టు చేసినట్లు సమాచారం అందినది

ఉత్తర ప్రదేశ్‌లోని వివిధ శిబిరాల నుండి మొత్తం 17మంది పాకిస్తాని యుద్ధఖైదీలు తప్పించుకుపోయారని, తిరిగి వారి సందర్శనీ సరిహద్దులు దాటయత్నించిన సందర్భంలో అరెస్టు చేసారనీ అధికార ప్రతినిధి చెప్పారు

బంగ్లాదేశ్‌కు మరి 226 జీపుకార్లు త్వరలో సరఫరా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

బంగ్లాదేశ్‌కు భారత ప్రభుత్వ పునరావాస కల్పన మంత్రిత్వశాఖ 226 జీపులను త్వరలో పంపిస్తున్నది అయితే గతంలో బంగ్లాదేశ్‌కు పంపిన 792 ట్రక్కులు 188 అంబులెన్సులు 74 జీపులు కదలనంగా ఇప్పుడుపంపిన పంపిణీలోతున్నారు గతవారం కలకత్తాలో భారత బంగ్లాదేశ్ ప్రభుత్వాలకు చెందిన సహాయక కార్యక్రమాల అధికారులు జరిపిన రెండు సమావేశాలలో ఈ జీపులను ఇతర సహాయక సరఫరాలను పంపించే ఏర్పాట్లు జరిగాయి

బంగ్లాదేశ్‌కు అస్సామ్, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల నుంచి కోటి 85 లక్షల రూపాయలు విలువచేసే చీరలు లుంగీలు ఇతర వస్త్రాలను కూడా పునరావాస కల్పన మంత్రిత్వశాఖ లోగడ పంపించింది అంతేగాక రూ 2కోట్ల 15 లక్షల విలువ చేసే వస్త్రాలను పశ్చిమ బెంగాల్ నుంచి బంగ్లాదేశ్‌కు పంపించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది

పునరావాస కల్పన మంత్రిత్వశాఖ బంగ్లాదేశ్‌కు గుడారాలు, ప్లాస్టిక్ షీట్లు దుప్పట్లు పాలపొడి, పిల్లల ఆహారం వస్త్రాలు, వంట పాత్రలు, మందులు, విస్కుతులు మొదలయిన వాటిని పెద్ద మొత్తాలలో బంగ్లాదేశ్‌కు పంపించడం జరిగింది ఈ సహాయక వస్తుసామగ్రి విలువ రూ 18 కోటి 60 లక్షలుంటుందనిఅంచనా

అంతేగాక, బంగ్లాదేశ్‌కు బావులలో ఉపయోగించే 8 89,000 అడుగుల పొడవు గొట్టాలను, 20,000 చేసి పంపులను, 2,000 టన్నుల కాయ ధాన్యాలను, 50,000 అగ్గిపెట్టెలను అక్కడకు పంపించిన వాహనాల కాలుకు విడిభాగాలవంటి ఇతర అత్యవసర సరఫరాలను కూడా భారత ప్రభుత్వం పంపిస్తుంది

ప్రస్తుతసమావేశాలలోనే యు.పి.లో భూకమతాల పరిమితి బిల్లు

లక్నో, ఏప్రిల్ 26 (పి. టి. ఐ)

భూకమతాలపై గరిష్ఠ పరిమితి తగ్గించే చట్టపు పాఠాలలోని అనులపై పరిమితి విధించునకు సంబంధించిన బిల్లును విధాన సభ ప్రస్తుత సమావేశాలలోనే ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట గలదని భావిస్తున్నారు

నీటి పారుదల సౌకర్యాలుకల భూమి అయితే 18 ఎకరాలు, ఆ సౌకర్యాలు లేని భూమిఅయితే 30 ఎకరాల మేర మాత్రమే ఒక కుటుంబం ఉంచుకునేట్టు భూకమతాల గరిష్ఠ పరిమితిని విధించనున్నారు

నీటి కొరతఉండే ప్రాంతాలలో ఆ పరిమితిని 45 ఎకరాలపై విధిస్తారు.

ధర్మాజిపేట పాఠశాల వార్షికోత్సవం

ధర్మాజిపేట ఏప్రిల్ 26

ధర్మాజిపేట జిల్లా పరిషత్తున్నత పాఠశాల వార్షిక దినోత్సవం జరిగినది ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె మల్లేశం. పరీక్షకార్యదర్శి శ్రీజి బాలరెడ్డి విద్యార్థినంమకార్యదర్శి శ్రీఎ సుదర్శన్‌రెడ్డి తమ తమ వార్షిక నివేదికలను చదివి వినిపించారు పోటీలందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులుఇచ్చారు, సాంస్కృతిక కార్యక్రమములందు కర్ణ ఏక పాత్రాభినయాదిగాగల విచిత్ర వేషధారణలు జరిగినవి. శ్రీ జి బాలరెడ్డి కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

పేరు వేరు- విషయంవేరు

మద్రాసు, ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)

ప్రత్యావర్తం పేరు, అందులో ఉన్న వస్తువులకు ఏలాంటి సంబంధం లేనందున న్యాయశాస్త్రం పోస్టుగ్రాడుయేట్ డిప్లొమా విద్యార్థులు 37 మంది నిన్నటి పరీక్ష హాలు నుండి వాకౌట్ చేశారు

'కంపెనీలా' ప్రత్యావర్తంలోని అన్ని వస్తువులు బ్యాంకింగ్, ఇన్‌స్యూరెన్స్‌కు సంబంధించినవి కావడంతో అభ్యర్థులు విస్మయోయారు. బ్యాంకింగ్, ఇన్‌స్యూరెన్స్ చట్టాన్ని ఇటీవల పరీక్షకు చేర్చినది

విద్యార్థులు అభ్యంతరం చెప్పిన మీదట, 'కంపెనీలా' పరీక్షను మాత్రం యీ నెల 29వ తేదీకు వాయిదావేసి యితర పరీక్షలను నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం నిర్వహించడానికి యూనివర్సిటీ అధికారులు అంగీకరించారు బ్యాంకింగ్, ఇన్‌సూరెన్స్ విషయాలపై లేఖలకు బదులు ప్రత్యావర్తనం చేసారు.

ప్రత్యావర్తాల ముద్రణలో ఏదో పొరపాటువల్ల యీ అయోమయం ఏర్పడినట్లు యూనివర్సిటీ అధికారులు చెప్పారు

సాంద్ర వ్యవసాయ పథకం

(ఆంధ్రభూమి విలేకరి)

పేములవాడ ఏప్రిల్ 26

పేములవాడ పంచాయితీ సమితిలో సాంద్ర వ్యవసాయ పథకంక్రింద అధికదిగుబడిచిచ్చు 3 వరి ప్రదర్శనా క్షేత్రములను ఏర్పాటుచేయుటకు వ్యవసాయశాఖాధికారులచే మంజూరుచేయబడిన 400 రూపాయలతో ఒక వరి ప్రదర్శనా క్షేత్రానికి 200 రూపాయలు వరి కి రు ప్రదర్శనా క్షేత్రాలకు 100 రూపాయలచొప్పున వినియోగించుటకు ఈనెల 21వ తేదీన ఇక్కడ సమావేశమైన పేములవాడ సమితి వ్యవసాయ, పశుపోషణశాఖా సంయుక్తాధికారులు ఏకగ్రీవంగా తీర్మానించారు

ఈ సమావేశానికి పేములవాడ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పి హెచ్ భగవంతరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పి హెచ్ సింగరావు, రాజగోపాలరావు బి భాస్కర్‌రావు, వి వెంకట్ రెడ్డి, పి హెచ్ హన్మంతరావు హాజరైనారు

రైల్వే పేకమిషన్ సిఫార్సుల ప్రకటనలో జాప్యంపట్ల ఆందోళన

అలహాబాద్, ఏప్రిల్ 26 (పి టి ఐ)

కేంద్రవేతన సంఘం నివేదిక ప్రకటించడంలో జాప్యానికి వ్యతిరేకంగా దేశమంతటా రైల్వే పనివారు వచ్చే నెల "జాతీయ వందన దినం" జరుపుతారు

అఖిలభారత రైల్వే పనివారల సమాఖ్య అధ్యక్షుడు పీటర్ ఆల్వారిస్ సమాఖ్య నిర్ణయాన్ని ప్రకటిస్తూ పనివారల సంస్థ రూపొందించిన సూచనలకు అనుగుణంగా లేని సిఫార్సులు తమకు ఆమోదయోగ్యం కావని స్పష్టంచేసారు

అవసరాలు ప్రాతిపదికగా నిర్ణయించే కనీస వేతనం. ఉద్యోగులకు లోనస్ చెల్లించాలని, రైల్వేలు లాభాల్లో నడ్డ కాబట్టి తమ కోర్కెలను వెంటనే ఆమోదించాలని శ్రీ ఆల్వారిస్ కోరారు

రైల్వే సిబ్బందికి ఒకే యూనియన్ ఉండాలని అవసరమైతే రహస్య బ్యాలెట్ ద్వారా ప్రాతినిధ్యం నిర్ణయించాలనిఆయన కోరారు

భువనగిరి ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

భువనగిరి ఏప్రిల్ 26

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము భువనగిరి శాఖ సర్వసభ్య సమావేశము శ్రీ సంగమేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగినది తరలిచ్చిన వారు నూతనముగా ఎన్నుకొనబడినారు

అధ్యక్షులు: శ్రీ పి పద్మయ్య. ఉపాధ్యక్షులు: శ్రీ పి వెంకట్‌నారాయణ. కార్యదర్శి: శ్రీడి లక్ష్మీనర్సయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ కె వేణుగోపాలరావు, కోశాధికారి: శ్రీ కె కోదండపాణి, సభ్యులు: శ్రీ పి యాదగిరి శ్రీ యస్ రంగయ్య.

మానవ సేవాసమితి ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 26

మానవసేవాసమితి వార్షిక ఎన్నికలలో ఈదిగువ చూపబడిన సభ్యులు ఎన్నికైనారు

శ్రీ బి రాందేవ్ అధ్యక్షులు. శ్రీ బి బాలకిషన్ ఉపాధ్యక్షులు శ్రీ జి. మాదన్‌రావ్ శ్రీ యం శ్రీనివాస్ కార్యదర్శులు, శ్రీ కె. శంకర్‌రావు కోశాధికారి.

బస్సులు ఢీకొనగా 13మంది మృతి

పెషావర్ సమీపాన దుస్సంఘటన

కరాచి ఏప్రిల్ 26 (ఎ.ఎఫ్.పి)

పెషావర్ సమీపాన రెండు బస్సులు ఢీకొన్న వలంగా వదముగురు మరణించారు మరి 29మంది గాయపడ్డారు.

ప్రయాణీకులతో నిండుగా ఉన్న ఒక బస్సు ఆ సమీపానే ఉన్న లోయలో కూలిపోయినది

మంథని ఉపాధ్యాయ సంఘం

మంథని, ఏప్రిల్ 26

రాష్ట్రోపాధ్యాయ సంఘము సమితిశాఖ సర్వసభ్య సమావేశము శ్రీ ఎం. రామన్న అధ్యక్షతన జరిగినది కార్యదర్శి శ్రీ జి గణపతి వార్షిక నివేదికను సమర్పించారు. జిల్లాశాఖ ప్రతినిధి శ్రీ కె సత్యనారాయణరెడ్డి వర్తమానములో నూతన సంవత్సర కార్యవర్గముఎన్నుకోబడినది

అధ్యక్షులు శ్రీ జి బుచ్చయ్య. ఉపాధ్యక్షులు: శ్రీ పి రామనాథం, కార్యదర్శి: శ్రీ కె తిరుపతి సహాయ కార్యదర్శి: శ్రీ ఎం వేణుగోపాలరావు ఆర్థిక కార్యదర్శి: శ్రీ కె. కిష్టయ్య ఆర్థిక సంఘ సభ్యులు: శ్రీయుతులు ఎ కొమురయ్య, ఎన్. సత్యనారాయణ

నిజామాబాద్‌లో అంబేద్కర్ జయంతి కార్యక్రమం

నిజామాబాద్ ఏప్రిల్ 26 (స్వ.వి.)

నిజామాబాద్‌లో అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి భారీ యెత్తున ఏర్పాట్లు జేస్తున్నారు 80వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీ వి. మహేంద్రనాథ్ పాల్గొంటారు. ఈ సందర్భంలోనే అంబేద్కర్ యువజన సంఘం మహానభలు టౌన్‌హాలులో జరుగుతాయి శ్రీ మహేంద్రనాథ్ అంబేద్కర్ గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జేస్తారు

బొంబాయి సమీపాన కార్మికులపై పోలీస్ కాల్పులు:8 మందిమృతి

బొంబాయి ఏప్రిల్ 26 (పి.టి.ఐ)

రద్దుచేయబడిన కార్మిక జనసమూహంపై అంబర్‌నాథ్ వద్ద గత రాత్రి పోలీసులు కాల్పులు జరపగా 8మంది మరణించారని ఇక్కడి పోలీస్ ప్రధాన కార్యాలయంవారు తెలిపారు

ఇక్కడికి 60 కిలోమీటర్ల దూరాన అంబర్‌నాథ్ వద్దగల సీలీ పర్కాపాపు కార్మికులకు జీతాలు ఇవ్వడంలో జాప్యం జరిగినదనీ ఆ జీతాలకోసం కార్మికులు ఆందోళన జరుపుతున్నారనీ తెలిసినట్లు సుమారు 600మంది కార్మికులు సిన్న అధికారులను ఘెరావ్ చేసారనీ కాగితపత్రాలు పునరుద్ధరణకు వెళ్లిన పోలీసులపై కూడా ఇనుప తూటాలు దుర్వారిని పోలీస్ అధికారి ఒకరు విలేకరులకు చెప్పారు

కార్మికులు తమను చుట్టుముట్టిన తరువాత పోలీసులు 12 రౌండు కాల్పులు జరపవలసి వచ్చిందని పోలీస్ అధికారి చెప్పారు ఆ సమయంలో ఇద్దరు పోలీస్ ఉద్యోగులతో మరి 16 మంది గాయపడారు కాల్పులలో అక్కడికక్కడే ఆరుగురు పౌరులు కొట్లాడుతూ మరణించారని కూడా ఆ పోలీస్ అధికారి తెలిపారు

ఆ కాల్పులపట్ల నిరసనగా పరిసరాలలో బంద్ జరిగింది

పట్టణంలోని వివిధ ఫ్యాక్టరీల కార్మికులు సభ జరిపి కాల్పులు సంఘటనపై న్యాయవిచారణ జరిపించాలనీ కాల్పులకు గురయినవారి కుటుంబాలకు పరిహారం చెల్లించాలనీ కోరారు

నిజామాబాద్ భీమా సిబ్బంది నిరసన సమ్మె

నిజామాబాద్, ఏప్రిల్ 26 స్వ.వి

నిజామాబాద్‌లో జీవిత బీమా సిబ్బంది కూడా ఈనెల 25వ తేదీనాడు నిరసన సమ్మె జరిపారు కార్యాలయం ముందు నినాదాలు చేశారు.

మనిలాలోని ఒక రాష్ట్రం గవర్నరుపై గ్రెనేడ్‌తో దాడి

మనిలా, ఏప్రిల్ 26 (రాయిటర్)

ఇక్కడికి 800కిలోమీటర్ల దూరంలో గల కాబుగావు పట్టణంలో సామూహిక నృత్యం జేసున్న ప్రజలమధ్య కెంపు గ్రెనేడు పేలి 17 మంది మరణించారు. 100మంది గాయపడ్డారు

నృత్య కార్యక్రమంలో పాల్గొంటున్న ఇలోకాసీసుర్ గవర్నరు లూయిసింగ్సన్ కూడా గాయపడ్డారు. స్థానీయ ప్రత్యర్థులు తనను హతమార్చడానికి ప్రయత్నించారని ఆతనన్నారు

వరి పంట పండుగోత్సవ సందర్భంగా పట్టాభిషేకాలని జేసిన రాజకీయ నాయకుడు నృత్యం చేయుటకోసమనరికి తమ మీద గ్రెనేడ్లు విసిరారని గవర్నరు ఆన్సతి పరకాసెనుండి విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

గోధుమ కొనుగోలు ధర క్వింటాల్‌కు 76 రూపాయలు

ఆహార కార్పొరేషన్ నిర్ణయం

చండీగఢ్ ఏప్రిల్ 26 (పి. టి. ఐ.)

గోధుమను క్వింటాలుకు 76రూపాయల చొప్పున కొనుగోలు చేయాలని భారత ఆహార కార్పొరేషన్ నిర్ణయించింది

ఇన్‌స్పెక్టర్లు రైతులను పేడించడం నివారించేందుకు హర్యానా పంజాబ్ పభుత్వాలు కూడా ఇదే రరకు గోధుమ కొనుగోలు చేస్తాయని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

యెల్లారెడ్డి ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

నిజామాబాద్, ఏప్రిల్ 26

రాష్ట్రోపాధ్యాయ సంఘం యెల్లారెడ్డి సమితిశాఖ నూతన కార్యవర్గ సభ్యులుగా దిగువ వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు

శ్రీ యస్ వెంకటయ్య అధ్యక్షులు, శ్రీ శివరాములు ఉపాధ్యక్షులు శ్రీ వి రాజారాయణకార్యదర్శి శ్రీ బి బిలంగారెడ్డి సంయుక్త కార్యదర్శి ఓ జగదీశ్వర్ ఆర్థిక కార్యదర్శి శ్రీ ఎ శ్రీనివాసరావు. శ్రీ పి. గంగారాం ఆర్థిక సంఘ సభ్యులు.

రాజంపేటలో అగ్ని ప్రమాదంవల్ల 44ఇళ్లు దగ్ధం

లక్నెట్టిపేట ఏప్రిల్ 26

లక్నెట్టిపేటతాలూకా రాజంపేటలో గత అదివారమునాడు 44ఇండ్లు, 6 పొప్పామములు దగ్ధమైనవి దాదాపు 44 కుటుంబాలవారు కట్టుబట్టలతో బయటపడగలిగారు

తహసీల్దారు బ్లాక్ డెవిలోపెంటు ఆఫీసర్ ఇన్సువెక్టరు ప్రమాదస్థలాన్ని సందర్శించారు

బెర్లిన్ ఉత్సవాలకు మూడు భారతీయ డాక్యుమెంటరీలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 26

ఈ సంవత్సరం జూన్ 28 వ తేదీ నుంచి జూలై 4 వ తేదీ వరకు బెర్లిన్‌లో జరుగనున్న 22 వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు మూడు డాక్యుమెంటరీ చిత్రాలు పంపాలని నిర్ణయించారు ఇందుకు భారత ప్రభుత్వ ఆమోదం లభించింది ఇవి పిల్లల్ల కాక తీసినవి "జ్ఞాపకాలు", "మహాబలిపురం" "నేటి భారత దేశం" అనే మూడు చలన చిత్రాలు ఇలా ఎన్నిక అయ్యాయి.

తాండూరు బాకు ఉపాధ్యాయ సంఘం

తాండూరు, ఏప్రిల్ 26

ప్రాథమికోపాధ్యాయ సంఘము తాండూరు బాకుయూనిట్ ఎన్నికలలో ఈక్రింది వారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

అధ్యక్షులు: శ్రీ బన్నారాజు ఉపాధ్యక్షులు: శ్రీ బాలయ్య, కార్యదర్శి: శ్రీ ఎస్. రాములు. సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎ నారాయణరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ కె చంద్రప్ప

పదిమంది కార్యనిర్వాహక సభ్యులు కూడా ఎన్నికైనారు

NEW STANDARD SUMEET

PRICE RS.300

ముఖ్యాంశములు

ధ్వని పెక్కువ తక్కువలు చేయుటకు 2 స్పీకర్లుగలవు.

ఇందులో అదనపు ఏర్పాటులో పెన నడుపుటకు ట్రాన్సిస్టర్ యెలక్ట్రోలైట్‌తో నిర్మించుటవల్ల, 2 విధాల పనిచేయుంది

బాస్ అండ్ ట్రెబుల్ కంట్రోల్ సౌకర్యాలు అల్‌వరల్ పిక్చర్ ట్యూబులతో టేబుల్ మోడల్

ఎక్స్టర్నల్ కలుపుకొని: స్థానిక పన్నులు అవసరం

SR STANDARD
TRANSISTORS • TELEVISIONS • TAPE RECORDERS • STEREO

JAISONS.279

ఆమోదిత డీలర్లు

కాళిదాస్ రేడియోస్
నుల్లాస్ బజార్,
హైదరాబాద్

రేడియో హోమ్
26-15-12 మెయిన్‌రోడ్,
విశాఖపట్నం-1

గులాబ్ రేడియో హౌస్
స్టేషన్‌రోడ్ వరంగల్

నేషనల్ రేడియో ఎలక్ట్రానిక్స్
టవర్‌రోడ్, కరీంనగర్.

చిమలి రేడియోస్
ఆబిడ్‌రోడ్ హైదరాబాద్

ఎంపైర్ స్టోర్స్
26-9-272, మెయిన్‌రోడ్
విశాఖపట్నం-1

నియో రేడియో అండ్ ఎలక్ట్రికల్ మార్ట్
మెయిన్‌రోడ్,
విజయనగరం-2

మోడరన్ రేడియో స్టోర్స్
అరండల్‌పేట మెయిన్‌రోడ్,
గుంటూరు-2

ఎమ్. వి. భద్రయ్య అండ్ కంపెనీ
ప్రకాశంరోడ్ గవర్నర్‌పేట,
విజయవాడ-2

వై. మల్లయ్య రేడియో హౌస్
స్టేషన్‌రోడ్, వరంగల్

తాజ్ రేడియో అండ్ ఎప్లియన్సెస్
కుమార్‌గల్లి నిజామాబాద్

శ్రీ గణేష్ ఎలక్ట్రానిక్స్
2-6-46/4 మార్కెట్‌రోడ్,
మహబూబ్‌నగర్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ

హైదరాబాద్, నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ కాలేజి, మరియు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్‌లో పార్ట్-టైమ్ డిగ్రీకోర్సులలో ఎడ్మిషన్‌లకు.

ప్రకటన

1972-73 సంవత్సరానికి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజిలో సివిల్, ఎలక్ట్రికల్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మరియు హైదరాబాద్, నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగ్ పార్ట్‌టైమ్ - డిగ్రీకోర్సులకు ఎడ్మిషన్లకు హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాల చుట్టుపక్కల ఇంజనీరింగ్ పనిలో దివమ హోల్డర్లనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. ప్రతి బ్రాంచీలో మంజూరుచేసిన మొత్తం సీట్ల సంఖ్య దిగువ తెల్పబడింది

(1) సివిల్ ఇంజనీరింగ్	40 సీట్లు	ఈ బ్రాంచీలు ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజి, హైదరాబాద్‌లో వున్నవి
(2) ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్	20 సీట్లు	
(3) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్	40 సీట్లు	ఈ బ్రాంచీలు నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ కాలేజి హైదరాబాదులో వున్నవి
(4) మెకానికల్ ఇంజనీరింగ్	40 సీట్లు	

పార్ట్‌టైమ్ డిగ్రీకోర్సు ప్రతి సంవత్సరం ఆరుగురు యూనివర్శిటి పరీక్షతో కూడిన సంవత్సరాలు వుంటుంది

(2) ఎడ్మిషన్‌కు యోగ్యతలు:

డిప్లమా పొందిన తర్వాత, సర్వీసు క్రింద కనీసం రెండు సంవత్సరాలు కలిగి వుండి, హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాల పరిసరాలలో పనిచేస్తున్నటియు సంబంధించిన ఇంజనీరింగ్ బ్రాంచీలో డిప్లమా కలిగియున్నటియు అభ్యర్థులు తరఖాస్తులను పంపవలెను.

3. కొన్ని సందర్భాలలో చేయబడిన వత్యేక నిబంధనల మినహా రాష్ట్రం లోని తెలంగాణ ప్రాంతీయ నివాసులకు మామూలుగా ఎడ్మిషన్ నిర్బంధం గందు కొన్ని సందర్భాలలో చేయబడిన వత్యేక నిబంధనల మినహా ఎడ్మిషన్‌కు దరఖాస్తులు చేసే అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతంలోని రెవిన్యూ అధికార్లచే యివ్వబడిన నివాసపు సర్టిఫికెట్ పంపవలెను.

(4) యూనివర్శిటీకు ఎడ్మిషన్ల విషయంలో దిగువ తెల్పిన రిజర్వేషన్లు గలవు. ప్రవేశ పరీక్షలో పొందిన మార్కులు ప్రకారం యోగ్యతావద్ధతులపైన ఇతర తెలంగాణ అభ్యర్థులతో ఎన్నికకు రావలసి వున్న నిబంధనలబట్టి హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలోని కేంద్ర ప్రభుత్వోద్యోగులు, రక్షణ సైనికులు, వారి కార్యాలు పిల్లలకు 8% సీట్లు నిర్ణయించబడినవి

(5) పైన పేర్కొన్న (4 వ పేరాలో చూపిన ప్రకారం కేంద్ర ప్రభుత్వోద్యోగులకు నిర్ణయించిన 8% సీలింగ్ మినహాయించిన తర్వాత లభించే మొత్తం సీట్లలో 25% హైదరాబాద్ - సికిందరాబాద్ జంటనగరాల పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఖమ్మం జిల్లాలోని భద్రాచలం ప్రాంత మరియు నల్గొండ జిల్లా మువగాల ప్రాంతంతోసహా) రిజర్వు చేయబడినవి.

ఈ అభ్యర్థులు నిర్దేశపారంలో వారు ఆంధ్ర ప్రాంతంలోని ఏ జిల్లాకు చెందినదీ దూషుచు సంబంధించిన నియోజకవర్గం ఎమ్. ఎల్ ఏ లేదా ఎమ్. ఎల్. సి నుండి నివాసపు సర్టిఫికెట్ పొంది పంపవలెను

(6) (I) లభించే మొత్తం సీట్లలో 14% షెడ్యూల్డ్ తరగతులకు 4% షెడ్యూల్డ్ జాతులకు రిజర్వు అయినవి.

(II) దిగువ తెల్పిన ప్రకారం వెనుకబడ్డ తరగతులకు చెందిన అభ్యర్థులకు లభించే మొత్తం సీట్లలో 25% రిజర్వు చేయబడి యున్నవి.

వెనుకబడ్డ తరగతుల విద్యార్థులు	గ్రూప్ ఏ	...	7%
... ...	గ్రూప్ బి	...	10%
... ...	గ్రూప్ సి	...	1%
... ...	గ్రూప్ డి	...	7%
		మొత్తం	25%

(III) అంగ వైకల్యంగల అభ్యర్థులకు మొత్తం సీట్లలో 1% రిజర్వు చేయబడినది (యూ రిజర్వేషన్: హైదరాబాద్ నాగార్జున సాగర్ ఇంజనీరింగ్‌లోని కోర్సులకు మాత్రమే వర్తిస్తుంది)

(IV) తెలంగాణ ప్రాంతంలో వున్నట్టి మాజీ సైనికులు, ఆర్మీ వ్యక్తుల పిల్లలకు మొత్తం సీట్లలో 1% రిజర్వు చేయబడినవి.

(7) విద్యాయోగ్యతలు

ఎడ్మిషన్ పొందడంలో అభ్యర్థులు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్య శాఖ రాష్ట్ర బోర్డు ఇంజనీరింగ్‌కు సంబంధించిన కాలములో డిప్లమా పొంది వుండవలెను లేదా ఇతర రాష్ట్ర బోర్డుల సాంకేతిక విద్యకు యిచ్చిన ఏదైన ఇతర డిప్లమా అట్టిది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే సమానంగా గుర్తించి వుండవలెను. ఏమియునప్పటికి పైన పేర్కొన్న కోర్సులకు ప్రవేశం పొందదలచే తెలంగాణ అభ్యర్థులు తెలంగాణ ప్రాంతంలోని సరైన ఇంజనీరింగ్ శాఖలో చదివిన డిప్లమా పొంది వుండవలెను

(8) ప్రవేశ పరీక్ష

యూనివర్శిటీకు ప్రవేశం: దిగువ తెల్పిన సబ్జెక్టులలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీచే నిర్వహించిన ప్రవేశ పరీక్షలో పొందిన మార్కులచే నిర్ణయించిన ప్రకారం మెరిట్ క్రమంలో వుంటుంది.

(1) లెక్కలు (పార్ట్ I ఇంటిగ్రల్ కాల్కులస్; పార్ట్ II డిఫరెన్షియల్; కోర్డినేట్ జామెట్రీ పార్ట్ III డిఫరెన్షియల్, ఇంటిగ్రల్ కాల్కులస్)

(2) ఫిజిక్స్ (పార్ట్ I - హీట్; పార్ట్ II మాగ్నెటిజం, ఎలక్ట్రిసిటీ పార్ట్ III లైట్ అండ్ సౌండ్)

(3) పాఠశాల అభివృద్ధి విషయంపైన కుదుమైన కథ, వ్యాసరచన, ఉత్తరం వ్రాయుట (గ్రామర్ ఎక్సర్‌సైజ్.

ఎంట్రెన్సు పరీక్ష: 1972 జూన్ ఆఖరువారంలో జరుపబడును. సరైన తేదీ ఎంట్రెన్స్ పరీక్ష కార్యక్రమము హైదరాబాద్, ఉస్మానియా యూనివర్శిటీ పరీక్షల కంట్రోలర్ వ్రకటిస్తారు.

(9) హైదరాబాద్ నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ కాలేజీలోని ఎలక్ట్రికల్ మెకానికల్ బ్రాంచీలకు ఎడ్మిషన్ పొందదలచే వారు దిగువ విషయాలు కలిగి వుండ వలెను.

(1) ముఖ్యమైన దరఖాస్తు ఫారం:

ప్రిన్సిపాల్ నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కాలేజీ, హైదరాబాద్-28 నుండి రు. 1/- ఖర్చు చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును ప్రిన్సిపాల్ నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ కాలేజీ వారిపేర చెల్లించిపొందవచ్చును. పోస్టల్ ఆర్డరుపైన 20-4-72కు పూర్వం తేదీ వేయకూడదు. యీపాఠానికి రిక్విజేషన్ పేంట దిగువ తెల్పినవి జత పరుచవలెను.

(ఎ) హైదరాబాద్, నాగార్జునసాగర్ ఇంజనీరింగ్‌కాలేజి ప్రిన్సిపాల్‌కు చెల్లించునట్లుగా రు 1/- ఖర్చు చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు

(బి) స్వంత అడ్రసుకవరు 23/10 సె మీటర్లు 95 పైసల మరియు 5 పైసల రెవ్యూజి స్టాంపు అంటించి వ్రువదవలెను

(2) ఎంట్రెన్స్ పరీక్ష ఫారం, చలాన్:

రెజిస్ట్రార్ యూనివర్శిటీ ప్రెస్ అండ్ పబ్లికేషన్స్; ఉస్మానియా యూనివర్శిటీ-హైదరాబాద్-7 నుండి ఎంట్రెన్స్ పరీక్ష ఫారంకు రు 3/- చలాన్‌కు 5 పైసలు చెల్లించి పొందవలెను హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీలో సివిల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచీలో ఎడ్మిషన్ పొందదలచేవారు

(1) ముఖ్యమైన దరఖాస్తు ఫారం:

రెజిస్ట్రార్ యూనివర్శిటీ ప్రెస్ అండ్ పబ్లికేషన్స్; ఉస్మానియా యూనివర్శిటీ-హైదరాబాద్-7 నుండి దరఖాస్తు ఫారం ఖరీదు మరియు చలాన్‌కు 5 పైసలు చెల్లించి పొందవలెను.

(2) ఎంట్రెన్స్ పరీక్ష ఫారం, చలాన్:

రిజిస్ట్రార్, యూనివర్శిటీ ప్రెస్ అండ్ పబ్లికేషన్స్, ఉస్మానియా యూనివర్శిటీ, హైదరాబాద్-7 నుండి ఎంట్రెన్స్ పరీక్ష ఫారానికి రు. 3/- చలాన్‌కు 5 పైసలు చెల్లించి పొంద వచ్చును.

హైదరాబాద్, ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీలో బ్రాంచీలకు ప్రవేశపొందుటకు దరఖాస్తుఫారాల సరఫరాకు రెజిస్ట్రార్ యూనివర్శిటీప్రెస్ అండ్ పబ్లికేషన్ డైరెక్టర్‌కు రిక్విజేషన్లవెంట రెండుస్వంత అడ్రసుకవర్లు సైజు 23 1/0 సెంటిమీటర్లు ఒక్కొక్కటి మరియు పోస్టేజిస్టాంపులు 70 పైసలు, మరియు 5 పైసల రెవ్యూజి స్టాంపు అంటించి పంపవలెను.

(11) అభ్యర్థులందరు కోరదగిన రుసుము రు: 35/- (ఎంట్రెన్స్ పరీక్ష క్రింద రు: 33/- ఎంట్రెన్స్ పరీక్షకు మెమొరాండం మార్కులకు రు: 2/-) సేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్శిటీ ఎకౌంట్ వద్దకు చెల్లించి ఎంట్రెన్స్ పరీక్షకు దరఖాస్తు పారంపంట చలాన్ జతపరుచవలెను పూరిచేసిన దరఖాస్తు ఫారాలు రెండింటికి ఎడ్మిషన్ మరియు ఎంట్రెన్స్‌పరీక్షకు, సంబంధించిన కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు 20-5-72 లోపుగా అందజేయవలెను,

(12) ఏదైనా ఇతరవివరాలకు అభ్యర్థులు. ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచీలకు సంబంధించి హైదరాబాద్, నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్‌ను సివిల్ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌బ్రాంచీల విషయంలో హైదరాబాద్, ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్‌ను సంప్రదించవచ్చును.

సాంకేతిక విద్యాధికారి

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

(dipr-106)

ఢిల్లీకిచెందిన భారతీయ కళాకేంద్రంవారు నగరంలోని లేడీహైదరీర్లిబ్ ఆవరణలో "రామలీల" నృత్య నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు ఈ చిత్రంలో కొన్ని దృశ్యాలు చూడవచ్చు.

బి. ఇ. పరీక్షా ఫలితాలు

HYDERABAD, April 26

Following is the provisional list of successful candidates in the B.E. II/V, 4/5 (Civil, Elect., Mech, E.C.E. and Mining) II-Semester examinations held in February/March, 1972:

B.E. II/V

Following have passed Roll Nos 40 41 45 48 49 50 52 55 57 60 65 67 69 70 71 72 74 75 76 78 81 83 85 86 87 88 89 90 92 93 96

101 4 6 10 12 13 14 16 19 24 27 29 31 32 33 35 36 39 40 43 46 48 51 52 53 55 59 60 62 67 70 71 73 74 75 77 78 79 81 82 85 86 87 89 91 93 94 95 97 99

Following have completed: Roll Nos 204 5 6 7 8 9 10 47 48 and 49.

B.E. 4/5 (Civil) II-Semester

Following have passed Roll Nos. 701 3 4 7 8 9 10 11 12 14 15 16 17 19 23 25 26 28 29 30 33 35 37 38 39 41 42 43 44 45 46 47 48 49 50.

Following have completed: Roll Nos. 751 3404 39 40 41 46 47.

B.E. 4/5 (Elect.) II-Semester

Following have passed: Roll Nos. 760 62 72 73 74 75 77 79 80 81 82 83 85 87 88 89 92 93 94 95 96 97 98 99

802 4 6 7 9 11 12 13 14 16 18 19 22 24 25 27 30 33 37 41.

Following have completed: Roll Nos. 844 45

2016 19

3539 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 59 65 67

B.E. 4/5 (Mech.) II-Semester

Following have passed: Roll Nos. 849 50 53 54 55 58 62 63 64 65 66 67 68 69 70 71 72 73 75 76 77 80 81 82 83 84 85 86 87 88 89 91 94 95 96 97 99

901 2 5 7 8 9 11 14 16 18 20 24

Following have completed: Roll Nos. 921 22 28 29 30

2074 75 76 77 81 82 83 84 85

3695 96 97 98 99

3707 8.

B.E. 4/5 (E.C.E) II-Semester

Following have passed: Roll Nos. 3571 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99

3600 1 3 4 5 6 7

B.E. 4/5 (Mining) II-Semester

Roll No. 3711 has passed.

The results of Roll No. 3713 is withheld for want of sessionals marks

ప్రేమభక్తిపై చైతన్య గౌడీయస్వామి ప్రవచనం

హైదరాబాద్ ఏప్రిల్ 26

అఖిల భారతీయ శ్రీ చైతన్యగౌడీయ మఠస్థాపకులు, అధ్యక్షులు త్రిదండి స్వామి శ్రీ భక్తి దైవత మాధవగోస్వామి మహారాజ్ రేపటినుండి శ్రీచైతన్య గౌడీయ మఠభూమి దిబాన్‌దేవిడి (నిజాం బాగ్‌లో పతిరోజు సాయంత్రం 5-30 గంటల నుండి ప్రేమభక్తిపై ప్రవచనము జరుపుతారు. హరినామ సంకీర్తన కూడా జరుగుతుంది.

పట్టణ ఆస్తుల గరిష్ఠ విలువ మూడులక్షలు ఉండాలని చౌదరి కమిటీ సిఫారసు

హైదరాబాద్, ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ) పట్టణ ఆస్తుల విషయంలో భారీ, భర ముగ్గురు మైనర్ పిల్లలు గల కుటుంబానికి మూడు లక్షల విలువగల ఆస్తిని గరిష్ఠపరిమితిగా నిర్ణయించవచ్చని చౌదరి కమిటీ సిఫారసు చేసింది

ఆంధ్రప్రదేశ్‌లోని సామిక ఆర్థిక పరిస్థితులనుబట్టి ఆస్తి గరిష్ఠ విలువను మూడు లక్షల రూపాయలకు మించి నిర్ణయించడం సమంజసం కాదోదని ఈకమిటి అభిప్రాయపడినది

పట్టణ ఆస్తులకు సంబంధించి సిద్ధపరిచే గరిష్ఠ పరిమితి శాసనాన్ని 1971 జనాభా లెక్కలను అనుసరించి 25 వేలకు మించి జనాభాకల పట్టణాలకు పర్తించ చేయాలని ఈకమిటి సూచించినది

మైనారిటి వెళ్ళని పిల్లలు ముగ్గురికన్నా ఎక్కువమంది ఉన్న కుటుంబాలో ఆస్తి విలువ గరిష్ఠపరిమితిని ప్రతి మైనర్ శిశువుకు 60 వేల చొప్పున పెంచవచ్చని కాని అవిరంగాకూడా ఆస్తి విలువ ఐదు లక్షలు దాటడానికి వీలులేదని ఈ కమిటి అభిప్రాయపడినది

పట్టణ ఆస్తులకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించడానికి 1971 ఏప్రిల్ 1వ తేదీనుండి లెక్కకట్టాలని ఈ కమిటి సూచించినది ఆస్తులను బేనామీగా మార్చకుండా చేయడానికై పట్టణ ఆస్తులను సంబంధించి చేసే చట్టంలో ఒక నిబంధన ఉండాలని ఈ కమిటి అభిప్రాయపడినది

పట్టణ ఆస్తుల గరిష్ఠపరిమితి చట్టంనుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులు స్థానిక స్వపరిపాలనా సంస్థలు లేక ప్రభుత్వం చట్టంద్వారా ఏర్పాటుచేసే కార్పొరేషన్ల ఆస్తులు ప్రభుత్వం ప్రయివేటు ధర్మసంస్థల ఆస్తులు విద్యా మతసంస్థల ట్రస్టుల ఆస్తులు లాభాలను ఆశించకుండా వ్యక్తులు సమూహంగా ఏర్పడిఏర్పరచే కక్షిలఆస్తులు పారిశ్రామిక సంస్థలు లేక పరిశ్రమల ఆస్తులు ఉద్యోగుల నివాసంకోసంకట్టే ఇండ్లకు పట్టణఆస్తుల గరిష్ఠపరిమితి చట్టం నిబంధనలనుండి మినహాయింపు ఉంటుంది

గరిష్ఠపరిమితికన్నా ఎక్కువ ఉన్న ఆస్తుల విషయంలో చెల్లింపేసమయపరిహారాన్ని గురించి మొదటి రెండు లక్షలకు పూర్తి మొత్తాన్ని చెల్లించాలని, మిగతా రెండు లక్షలకు 50 శాతం చెల్లించాలని తర్వాత మూడులక్షలకు ముప్పదిశాతం చెల్లించాలి అంతకన్నా మించిచెల్లించవలసివస్తే ఇరువది శాతంఇవ్వాలని ఈకమిటి సలహాఇచ్చింది

ఆస్తులపై గరిష్ఠపరిమితిని విధించేకన్నా సంపదపై గరిష్ఠపరిమితిని విధించడం ఉత్తమమైన మార్గమని పలువురు ఈ కమిటికి ఇచ్చిన జ్ఞాపకాలను నివేదికలో పస్తావించినది సంపదపై పరిమితులను విధించాలనడం ఉత్తమమైన సూచన అయినా పట్టణఆస్తులపై గరిష్ఠపరిమితులను విధించడం అవసరమేనని ఈ కమిటి అభిప్రాయపడినది

పట్టణఆస్తుల గరిష్ఠ పరిమితి నుండి ప్రయివేటు ట్రస్టులు హోటల్‌భవనాలు సినిమాలకు మినహాయింపులు ఇవ్వడానికి ఈకమిటి అంగీకరించలేదు

గత ఎన్నికలలో రాష్ట్రప్రభుత్వానికి ఈ కమిటికి తన సిఫారసులను అందచేసినది

ఈకమిటికి రాష్ట్ర లెజిస్లేచర్ మాజీ కార్యదర్శి జి వి చౌదరి నాయకత్వం వహించారు మిగతానాలుగు బాటం శ్రీరామ మూర్తి (వస్తుత విద్యామంత్రి) డాక్టర్ టి ఎస్ మూర్తి (మాజీ శాసనసభ్యుడు) ఏ ఎస్ గురువారెడ్డి తిరుపతి మునిసిపల్ చైర్మన్ వి నారాయణరావు (కార్యదర్శి)

24 పారిశ్రామిక సంస్థలకు లైసెన్సులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 26

ఈ నెల 1వ తేదీలో అంతమైన వారంలో 24 పారిశ్రామిక సంస్థలకు లైసెన్సులు జారీచేశారు పోరసెలిన్ సాక్లర్లు టెలిఫోన్ స్విచ్ బోర్డు లాంటులు ఫ్లోట్ సాయ (టాబర్లు, నల్ల కాగితం మెకిల్ బైరు మొదలైనవి తయారు చేసేందుకు ఈ లైసెన్సులు ఇవ్వబడాయి

ఇదే వారంలో 29 అనుమతి పత్రాలు కూడా జారీ చేశారు టెలివిజన్ సెట్లు పంచదార, పాలపొడి బిస్కెట్ మొదలైనవి తయారు చేసేందుకు ఈ అనుమతి పత్రాలు ఇవ్వడం జరిగింది

నమీషా వారంలో నాలుగు పారిశ్రామిక సంస్థల పేరలో మార్పులు జరిగాయి. రెండు పారిశ్రామిక సంస్థల లైసెన్సులు ఉపసంహరించ బడ్డాయి

నగరంలో రేపు అమెరికన్ పియానిస్టు సంగీత కచేరి

హైదరాబాద్ ఏప్రిల్ 26

ప్రఖ్యాత అమెరికన్ పియానిస్టు తిమ్ ఆడమ్స్ హైదరాబాద్‌లో వచ్చే శుక్రవారం నాడు పియానో కచేరీ జరుపుతారు

న్యూఢిల్లీలోని అమెరికన్ అంతర్జాతీయ న్యూక్లు సంగీత విభాగం ప్రధానాధ్యాపకులగు శ్రీ ఆడమ్స్ హైదరాబాదు మహిళా కళాశాలలోని దర్బారుహాలులో ఆహూత ప్రేక్షకుల సభలో పియానో వాయిస్తారు

మాక్స్ ముల్లర్ భవన్ అమెరికన్ సమాచార కార్యాలయంవారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటవుతున్నది

హారిస్, గ్రీన్ కాంపాండ్ శాస్త్రీయ కృతులు కొన్నిటిని, హాస్య కృతులను అమెరికన్ జానపదకృతులను శ్రీ ఆడమ్స్ వాయిస్తారు

ఈ అమెరికన్ పియానిస్టు మూడేళ్ళ లేబాయలోనే పియోలిన్ నేర్చుకొన్నారు ఏడవ ఏట పియానో నేర్చుకొన్నారు 12వ ఏట ఆయన సొంతంగా విద్యార్థులకు నేర్పడం పారంభించారు

కాలిఫోర్నియాలోని రెడ్‌లాండ్స్ విశ్వ విద్యాలయం, యేల్ విశ్వ విద్యాలయాల నుంచి పట్టభద్రులైనారు వాద్య సంగీతపు అమెరికన్ సదస్సులో ఈయన కృతులు వాయించారు

శ్రీ ఆడమ్స్ ఎన్నో కచేరీలు జరిపారు పాశ్చాత్య సంగీత ప్రదర్శనలిచ్చారు ఎన్నో ఉపన్యాసాలిచ్చారు పిజిటింగ్ కళాశాలకు తోడుగా వాయించారు

పాలకుంట గ్రామంలో యువకుని హత్య: ఎనిమిది మంది అరెస్టు

హైదరాబాద్ ఏప్రిల్ 26 (పి టి ఐ)

అనంతపురం జిలా పాలకుంట గ్రామంలో ఎనిమిదిమంది సాయుధులు 25 సంవత్సరాల యువకుని హత్యచేసినట్టు ఇక్కడికి అందిన అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది ఈ సంఘటన ఈ నెల 24న జరిగింది.

నిందితులను అరెస్టు చేసి జుడీషియల్ కస్టడీలో ఉంచారు

కార్మికశాఖామంత్రి పర్యటన

హైదరాబాద్ ఏప్రిల్ 26

కార్మికశాఖామంత్రి శ్రీ టి అంజయ్య ఈనెల 29వ తేదీన హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగరం వెళతారు ఆయన మరుసటిదినం మధ్యాహ్నానికి రాజధానికి తిరిగి వస్తారు

పంచాయతీరాజ్ శాఖ మంత్రి పర్యటనరద్దు

పంచాయతీరాజ్‌శాఖామంత్రి శ్రీ టి హయగ్రీవాచారి ఈనెల 28,29 తేదీలలో తమ పశ్చిమపట్నం పర్యటనరద్దు చేసుకొన్నారు

తెలుగులో 'యోజన' పత్రిక ప్రచురణకు సన్నాహాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (పి టి ఐ)

'యోజన' పత్రికను తెలుగులో తీసుకు రావడానికి నిర్ణయించినట్టు రేడియో సమాచారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ధర్మవీర నిన్నాలోక్ సభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ చెప్పారు

ఈ పత్రిక ప్రచురణకూ దీని నిర్వహణకు సంతృప్తికరమైన ఏర్పాటు జరగనందున ఈ విషయంలో ఆలస్యం జరిగినట్లు ఆయన అన్నారు

చేపల పరిశ్రమ అభివృద్ధికి సోవియెట్ సాంకేతిక సహాయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)

సోవియెట్ యూనియన్‌నుండి చేపల్ పట్టే కొత్తగోలకు చేసుకొనబోయే ఒప్పందంవల్ల దేశంలో నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక సహాయం యంత్రసామగ్రి ఆ దేశంనుండి లభించుటందని సముద్రతీర జలాలలోను, సముద్రపు లోతు పాంతాలలోను చేపలుపట్టే పరిశ్రమను విస్తృతం చేసే అవకాశాలు పెరుగుతాయని ఇవ్వవ సాయశాఖ సహాయమంత్రి ఎవి సింధే నేడు తెలిపారు

లోక్‌సభలో ఆయన చేసిన ప్రకటనలో ఈ ఒప్పందంవల్ల సముద్ర జలాలలోను నదులు, జలాశయాలలోను చేపలుపట్టే పరిశ్రమను అభివృద్ధి చేయడానికి సోవియెట్ యూనియన్ సహకారం లభించగలదని, చేపల పరిశ్రమ అభివృద్ధికి విదేశీసహకారాన్ని స్వీకరించడంవల్ల అభివృద్ధి శీఘ్రంగా అందుకోగలమని పేర్కొన్నారు

నాలుగవ పథకాలలో సముద్రతీర జలాలలోను, సముద్రపు లోతు పాంతాలలోను చేపలు పట్టడానికి 300 మరబోట్లను పవేశపెట్టడానికి ఉద్దేశించినా చేపల పరిశ్రమ అభివృద్ధికి దేశీయ శక్తి యుక్తులను ఎక్కువగా వినియోగించుకొనడానికి వీలులేకపోతున్నదని షిండే అన్నారు

చేపల బోట్లను తయారు చేయడంలో దేశీయ శక్తులను వినియోగించుకొనడానికి ప్రభుత్వం కృషి చేయగలదని ఆయన అన్నారు

1968 69 లో దేశంలోని నౌకా నిర్మాణసంస్థలకు ప్రభుత్వం 40 చేపలుపట్టే మరబోట్ల తయారీకి ఆర్డరు ఇవ్వగా 26 మరబోట్లను నిర్మించి ఇచ్చాయని షిండే తెలిపారు

షిప్ లాండర్ చేపల ఎగుమతివల్ల సాలీనా 40 కోట్ల విదేశీ మారకద్రవ్యం లభిస్తున్నదని ముప్పుందు చేపల పరిశ్రమ అభివృద్ధితో ఎక్కువగా విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించే అవకాశం ఉన్నదని ఆయన వివరించారు

నగరంలో సినిమాలు

అజంతా	దాసాన్
రామకృష్ణ 70 ఎం.ఎం.	
దిల్రాజ్	గంగాతేరాపానిఅమృత్
మినర్వా	
లిబర్టీ	
అప్సర	
అశోక్	బలిదాన్
మనోహర్	
అపా	
స్కైలైన్	
కల్పన	... గుడి
క్యాప్	...ఆనంద్
సుధ	... గోపి
నవరంగ్	...బాంబే టు గోవా
లత	... దొరాహా
సంగీత్	...ఉపహార్
స్వామి	రాతమహల్
సాగర్	
అమర్	...అమ్మమాట
బాలాజి	...అమ్మమాట
జగత్	రాత్ మహల్
చిత్రాజి	
సంగం	పోమరిపోతు
కమల్	
బసంత్	...అంతా మనమంచికే
అలంకార్	.. అంతా మనమంచికే
రీగల్	...గండికోట రహస్యం
సుదర్శన్	
సెలెక్	ఎలెక్ట్రా జానకి
అంజలి	
శాంతి	నంశోధారుడు
ప్రభాత్	
వెంకటేశ్	...అందాత్
ప్యారడైజ్	నంపూర్ణ రామాయణం
సులోచన్	
రామకృష్ణ 70 ఎం.ఎం.	...బీదలపాటు
నటరాజ్	...నజాటా
టివోలి	.. ఈగల్ ఓవర్ లండన్
లైట్‌హౌస్	పాంటోమాస్
పాలా	.. బెటరీ ఏ విండో
విజయంతి	...ఆన్ ఏ క్లియర్ డే
దీపక్	...దుష్మన్
కృష్ణ	...పిలావిడుగా
రవితేజ	...జానీ మేరాజాన్
	...బాంబేటు గోవా

విశాఖపట్టణంలో సినిమాలు

అలంకార్	...కలెక్టర్ జానకి
చిత్రాలయ	... పోమరిపోతు
పరమేశ్వరి	...బులెమ్మ బులోడు
వూర్వి	...రాజమహల్
ప్రభాత్	...అంతా మన మంచికే
రామకృష్ణా	...దునియాకాళ్ళజానే
వసంతి	...మాయింట కోడలు
లక్ష్మి	.. అమర్ ప్రేమ
జగదాంబ	...నంశోధారుడు
మనోరమ	...లెహరూపియా (హిందీ)
లీలామహల్	. గుడ్డి
రాజేశ్వరి	...నంపూర్ణ రామాయణం
మహాలక్ష్మి	.. ఉదమ్మా పెటు పెదులా
కృష్ణా	.. పడుగురాముడు
నటరంగ్	... దైతు కుటుంబం

నగరంలో నేడు

అఖిల భారత మజీన్ ఇతిహాదుల్ ముస్లిమీన్ 46వ వార్షిక మహాసభలు నేటి రాత్రి 8 గంటలకు మజీన్ కార్యాలయం దారుస్సలాంలో జరుగుతుంది రెండు రోజులు జరిగే ఈ సమావేశంలో ముస్లిం సాంఘికార్థిక, విద్యా విషయక సమస్యలను చర్చిస్తారు

చిఫ్ టెండరు నోటీసు నెంబరు 15/OUBD/72-73

ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాదు-7 ఏ. పి

ఈ దిగువ నుదహరించబడిన పనులకు రాష్ట్ర లేక కేంద్ర రిజిస్టర్డు లేదా ఎం ఇ యస్‌తో రిజిష్టరైన మూడవ తరగతి లేక ఆ పైతరగతులకు చెందినతగు అనుభవముకల కాంట్రాక్టరుల నుండి పేరు పొందిన పద్దుల నుండి సీలు వేయబడిన టెండరు యూనివర్శిటి ఇంజనీరు గారిచే తేదీ. 22-5-1972 11 గంటల వరకు అంగీకరించ బడును అదే రోజు ఉదయం 11-30 గంటలకు కాంట్రాక్టర్ల సమక్షమున ఉస్మానియా విశ్వవిద్యాలయ బిల్డింగు డివిజన్ ఆవరణలో తెరువబడును. టెండర్లు ఇచ్చిన వారిచే అధికారం పొందిన వ్యక్తులు టెండర్లు తెరువబడు సమయమున హాజరు కావచ్చును

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు వర్గం	కాంట్రాక్టు విలువ	టెండరుతో సమర్పించవలసిన ధరావతు	అగ్రిమెంటు సమయంలో విధింపదగిన సెక్యూరిటీ డిపాజిట్	సదరు రూపమున ఇవ్వవలసిన పని పట్ల సెక్యూరిటీ డిపాజిట్	పని పూర్తి అయినప్పుడు ఇవ్వవలసిన సెక్యూరిటీ డిపాజిట్	పని పూర్తి అయిన తేదీ	టెండర్లు ఇచ్చిన తేదీ	టెండర్లు తెరవబడు తేదీ
1	ఉస్మానియా విశ్వవిద్యాలయము ఆవరణములోని గణిత శాస్త్రము మరియు గణాంక శాస్త్రముల బిల్డింగుల ఎక్స్‌టెన్షన్ నిర్మాణము	జనరల్	1 50000/-	3750/-	3750/-	5%	5 సంవత్సరాలు	25-7-75	17-5-1972	15-5-72

1 టెండరు దరఖాస్తు విచ్చు సమయముననే టెండరు విలువ చెల్లించవలెను లేనియెడల దరఖాస్తులు అంగీకరించబడవు

2. టెండరు స్పెసిఫికేషనులు, మ్యాపులు మొదలగునవి దిగువ నుదహరించబడిన కార్యాలయమున పనిచేయు కాలములో

దేశంలో అదనంగా పండుతున్న బియ్యం గోదుమ ఎగుమతి

మార్కెట్లకోసం అన్వేషిస్తున్నట్టు కౌలాలంపూర్‌లో సుబ్రహ్మణ్యం ప్రకటన

కౌలాలంపూర్, ఏప్రిల్ 26 (పి. టి. ఐ)

ప్రపంచంలోకెల్లా వైజ్ఞానిక పద్ధతుల అత్యధిక బియ్యం ఉత్పత్తి చేసున్నది భారతదేశమేనని ఈయేడాది 4 కోట్ల 30 లక్షల టన్నుల బియ్యం మనదేశంలో ఉత్పత్తి అయినాయని కేంద్ర వ్యవసాయ మంత్రిశ్రీ సి. సుబ్రహ్మణ్యం మలేసియాలో పర్యటన సందర్భంగా చెప్పారు.

అంతర్జాతీయ బియ్యం పరిశోధనాసంస్థ పదవ వార్షికోత్సవంలో పాల్గొనడానికి మనిలా వెళ్ళి తిరిగివస్తూ శ్రీసుబ్రహ్మణ్యం భారతదేశం ఈసారు స్వయం పోషకం కావడమేగాక ఇరవై మూడ్వ లక్షల టన్నుల బియ్యం మిగులు ఉండవని తెలియజేశారు.

గోదుమ పంటలోకూడా దేశం అదనపు ఉత్పత్తిని సాధించినదని ఈయేడు 2కోటి 80 లక్షల టన్నుల గోదుమ పండినదని కేంద్ర మంత్రి చెప్పారు.

ఆహారధాన్యాలు పరిమితంగా ఎగుమతి చేయడానికి భారతదేశం మార్కెట్లకోసం ప్రయత్నించగలదనికూడా ఆయన ప్రకటించారు.

అయితే అయిదు లక్షల టన్నుల బియ్యం, గోదుమ బంగ్లాదేశ్‌కు సహాయంగా పంపడానికి మాట ఇచ్చినదని, ఈ ఎగుమతి ఇంకా పెరగవచ్చునని ఆయన అన్నారు.

ముమ్ముందు అత్యవసర పరిస్థితివస్తే ఎదుర్కోవడానికి 6 కోట్ల టన్నుల బియ్యం, 2కోట్ల 25లక్షల టన్నుల గోదుమ నిల్వచేసి పెట్టాలనికూడా ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

అన్నిరకాల ధాన్యాలు కలిపి మొత్తం పైన ఈయేడాది 11 కోట్ల 20 లక్షల టన్నుల ఉత్పత్తిరాగలదని ఆయన అన్నారు.

మనిలా పరిశోధనా కేంద్రం పరిశోధనలను గమనిస్తూ కొత్త రకాలను దేశంలో అభివృద్ధి పరుచుతున్నామని ఆయనఅన్నారు.

పై చిత్రంలో జిల్లా కలెక్టరు శ్రీ యస్. కె. గురయా ఉపన్యసిస్తున్న దృశ్యం శ్రీ మోహన్‌రావ్, శ్రీ రెడ్డి, డాక్టర్ జలవర్‌రావు చిత్రంలో ఉన్నారు క్రింది చిత్రంలో మహేశ్‌కుమార్ కానీ జానియర్ వినోద ప్రదర్శనమిస్తున్న దృశ్యం

పరిషత్తులో చాత్తాద శ్రీ వైష్ణవులకు ప్రాతినిధ్యానికై విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 26

రానున్న విశాలవరిషత్ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ చాత్తాద (శ్రీ) వైష్ణవ సంఘానికి ప్రాతినిధ్యం ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కోరుతు సంఘం ఒక తీర్మానం చేసినది.

సంఘ ప్రతినిధులు ఈ విషయంలో ముఖ్యమంత్రిని కూడా కలుసుకున్నారు. చాత్తాద వైష్ణవులు చాలా వెనుకబడినవారని ఈ కులానికి చెందినవారిసంఖ్య రాష్ట్రంలో 5లక్షలవరకు ఉంటుందని, అయినా వీరికి విధాన సభలో కాని పరిషత్తులో, లోక్‌సభ రాజ్యసభలో కాని ప్రాతినిధ్యం లేదని వారు గుర్తు చేశారు.

నిజామాబాద్ లయన్స్ క్లబ్ కార్యవర్గం

నిజామాబాద్ ఏప్రిల్ 26 (స్వ వి)

నిజామాబాద్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గానికి అధ్యక్షుడుగా శ్రీ సి. జనార్దన్ ఎన్నికైనారు. సమీపమాతపూర్వ అధ్యక్షుడు డాక్టర్ వి. నరసింగరావు, వరుసు ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. శివన్, రెండవ ఉపాధ్యక్షుడు శ్రీ కె. విద్యావతి, మూడవ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. కె. రంగనాథం, కార్యదర్శి శ్రీ వి. వెంకటరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ చంద్రభూపాలరెడ్డి, కోశాధికారి శ్రీ ఎస్. బి. యతిరాజ్, లయన్ టేమర్ శ్రీ మధు, టెయిల్ ట్విస్టర్ డాక్టర్ ఎస్. భూమరెడ్డి, డైరెక్టర్లు డాక్టర్ ఎం. ఎం. పండిత్, డాక్టర్ కె. బి. శర్మ, శ్రీ జి. ఎస్. రామాచార్యులు, శ్రీ దర్శేందర్, శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ జి. శ్రీధరరావు శ్రీ సి. వైజి.

విషంత్రాగి కుటుంబం యావన్మంది మృతి

విదురినాపల్లి, ఏప్రిల్ 26 (పి టి ఐ)

ఇక్కడ ఒక విశ్వబ్రాహ్మణ కుటుంబంలోని ఆరుగురు వ్యక్తులు విషం త్రాగి మృతి చెందారు.

కుటుంబ పెద్ద పేరు పందరీనాథన్, ఆయన వయస్సు 82సంవత్సరాలు ఆయన తన భార్య నమ్మతితో కాఫీలో విషం కలిపి నలుగురు పిల్లలకు ఇచ్చాడని తరువాత భార్యాభర్తలిద్దరూ కూడా ఆ కాఫీ తాగారని తెలిసింది.

రోదనలు విన్న ఇరుగు పొరుగువారు పందరీనాథన్ ఇంట తలుపులు బద్దలు గొట్టి లోపలకు వెళ్ళారు. అయితే వైద్య సహాయం అందజేసేలోగానే అందరూ మృతి చెందారు.

రుద్రంగి పశుచికిత్సా కేంద్రానికి గ్రాంటు

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, ఏప్రిల్ 26

వేములవాడ పంచాయతీసమితి పశుపోషణ స్థాయీసంఘంవారు ఏప్రిల్ 21న వేములవాడ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ సి. హెచ్. భగవంతరావు అధ్యక్షతన సమావేశమై రుద్రంగిలోని పశుచికిత్సా కేంద్రానికి నగం సబ్సిడిపై అవసరమైన మందులకు 500 రూపాయలను మంజూరీ చేశారు.

వేములవాడలోని కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రానికి 150 రూపాయలను సమాజ విశాసాభివృద్ధి నిధులనుండి ఖర్చు చేయుటకు మంజూరీ చేశారు.

వెయ్యి రూపాయల విలువగల మినరల్ మిక్చర్ అను పశువులకుమేపుకూడా నగం సబ్సిడిపై రైతులకు సరఫరా చేయుటకు తీర్మానించారు.

వెయ్యి రూపాయల విలువగల పందిమేకరకప్ కోళ్ళను సమితివారు కొని నగం సబ్సిడిపై సరఫరా చేయుటకుకూడా తీర్మానించారు.

నిమ్మవలి నిమ్మాపూర్‌లకు చెందిన ఇరువురికి 1500 రూపాయల విలువగల 400 పేటిరకప్ కోడిపిల్లలను సమాజ విశాసాభివృద్ధి నిధులనుండి కొని నగం సబ్సిడిపై మంజూరీ చేశారు.

1971 డిసెంబర్ నుండి 1972 మార్చి వరకు సంవత్సర కాలంలో వ్యవసాయ, పశుపోషణ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలను సమావేశంలో సమీక్షించారు.

సెవన్‌స్టార్స్ వారి దళసూత్ర పథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 26

సెవన్‌స్టార్స్ సిండికేట్ వారు విద్యార్థులను నిర్మాణాత్మకమైన పనులలో పెట్టడానికి సొంతపోషకమైన పథకం ఒకటి రూపొందించారు.

ఈ విషయాన్ని తెల్పుతూ సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. ఎ. వి. కాండిల్య ఈ సంవత్సరానికి సిండికేట్ చైర్మన్‌గా రక్షణ శాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని, వైస్ చైర్మన్‌గా శ్రీమతి లలితా చంద్రశేఖర్ గిర్‌ను ఎన్నుకున్నట్టు చెప్పారు.

వీరి దళసూత్ర పథకంలో అంగాలఇవి విద్యార్థులతోపాటు ప్రధాన్యత రక్షణ ప్రమరణ, కళాకారులకు ప్రోత్సాహం, అంతర్ రాష్ట్రసాంస్కృతిక వినిమయ కార్యక్రమం విద్యార్థి రంగస్థల పోటీలు, హాబీ కేంద్రాల స్థాపన, అంతర్‌కళాశాలల సాంస్కృతికోత్సవాలు.

ఈ కార్యక్రమానికి ఈనెల 29వ తేదీనాడు లేడీ హైదరీ క్లబ్‌లో జరిగే "రామలీలా" నృత్యనాటికద్వారా నిధులు సేకరించబోతున్నారు ఆనృత్యనాటిక నిర్వహణలో శ్రీ రామ్ కృష్ణారావన్ పరిశ్రమ వారు తోడ్పడుతున్నారు.

వినోదకార్యక్రమం ద్వారా నిజామాబాద్ రోటరీ క్లబ్ నిధిసమూలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఏప్రిల్ 26

నిజామాబాద్‌లోఇటీవల రోటరీ క్లబ్‌కు నిధులు సేకరించ డానికి ఏర్పాటు చేసిన "కుహేశ్‌కుమార్ నైట్" ద్వారా 20 వేల రూపాయల నికర లాభం వచ్చినదని నిజామాబాద్ రోటరీ క్లబ్ విధి నేతృత్వ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సి. జలవర్‌రావు తెలిపారు. ఈ డబ్బుతో రోటరీ స్కూలు నెలకొల్పబడి ఉన్న రోటరీసేవా కేంద్రాన్ని విస్తరింపజేయనున్నారని డాక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చిన వారందరికి ఆయన కృతజ్ఞత లర్పించారు.

ఉత్సవంలో మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. కె. గురోయా నిజామాబాద్ రోటరీక్లబ్ కార్యకలాపాలను ప్రశంసించారు. ఇటువంటి వక్కసారి వినోద కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు క్లబ్‌కు అభినందించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి క్లబ్ సభ్యులందరూ శ్రద్ధగా పని చేశారు.

పరిశ్రమల లైసెన్సింగ్ విధానంలో తరచుగా మార్పులపై విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (పి టి ఐ)

పరిశ్రమల లైసెన్సింగ్ విధానాన్ని తరచుగా మార్చుతుండడంవల్ల పారిశ్రామిక అభివృద్ధిలో విలువైన లేనిపోని ఏర్పడుతున్నదని, అందువల్ల పరిశ్రమల లైసెన్సింగ్ విధానం నిర్దుష్టంగా స్పష్టంగా ఉండాలని లోక్‌సభ అంచనాల కమిటి సూచించినది.

పరిశ్రమల లైసెన్సింగ్ విధానంలో త్వరిత గతిన మార్పులుచేయడం కాంక్షనీయంకాదనికూడా అంచనాల కమిటి పేర్కొన్నది.

లోక్‌సభ అంచనాల కమిటి పంపొమ్మిదవ నివేదికను నేడు అందజేసినది. పరిశ్రమల లైసెన్సింగ్ విధానాన్ని కనీసం ఐదేండ్లలోపుగా మార్చరాదని పంచవర్ష ప్రణాళికవరకే దీనికాలపరిమితి కూడా ఐదు సంవత్సరాలు ఉండాలని అప్పుడే పరిశ్రమలు అభివృద్ధిని పుంజుకొని నిర్ణీత ఉత్పత్తి లక్ష్యాలను అందుకొనడం సాధ్యపడగలదని లోక్‌సభ అంచనాల కమిటి అభిప్రాయపడినది.

ఐదవ పంచవర్ష ప్రణాళిక ఆమలు ప్రారంభం కాకమునుపే ఐదవ ప్రణాళికలైసెన్సింగ్ విధానాన్ని రూపొందించి ప్రభుత్వం ముందుగా ప్రకటించాలని పరిశ్రమల స్థాపనకై వచ్చే దరఖాస్తులలో యోగ్యతగలిగిన ప్రభుత్వం లైసెన్సులు ఇవ్వాలని తాత్కమిటి సూచించినది.

నలుగురు కండక్టర్లను తిరిగి పనిలోకి తీసుకోవాలని ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 26

హనుమకొండ డిపోకు చెందిన బి. బిక్షపతి, బి. నారాయణ అనే కండక్టర్లను సికిందరాబాద్ డిపోకుచెందిన ఎం. అల్లాఉద్దీన్, ఎం. ఆర్. బేగ్ అనే కండక్టర్లను సర్వీసుకు భంగం కాకుండా, పూర్తి జీతం ఇచ్చి తిరిగి పనిలో చేర్చుకోవాలని కార్మిక న్యాయస్థానం జడ్జి శ్రీ ఎం. ఎస్. శర్మ ఆర్. టి. సి. ని ఆదేశించారు తీర్పు చెప్పారు.

శ్రీ కరిగిరిస్వామి బ్రహ్మోత్సవం

ఉప్పల్, ఏప్రిల్ 26

శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు మే 14వ తేదీనాడు అంకురార్పణతో ప్రారంభమవుతాయి 15వ తేదీనాడు తిరుకళ్యాణం, గరుడ సేవ జరుగుతాయి.

అంతర్జాతీయాభివృద్ధి సంస్థవద్ద నిధుల కొరత

వాషింగ్టన్, ఏప్రిల్ 26 (ఎ పి)

వర్ధమాన దేశాలలో అత్యంత ప్రధానమైన అభివృద్ధి కార్యక్రమాల అమలుకు వలసిన నిధులు లభింపచేయడానికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థవద్ద డబ్బు లేకుండా పోయినదని తెలిసినది.

అమెరికా ప్రాతినిధ్యం గల సంస్థ నిధుల కోసం ఆ సంస్థ వేచి ఉన్నది ఆ నిధులకు లోబడే వివిధ ప్రాజెక్టులకు అభివృద్ధి సంస్థ రుణ సహాయం మంజూరు చేసున్నది.

వివిధ ప్రాజెక్టులకు ఇప్పటికే 10 కోట్ల డాలర్ల మేర రుణ సహాయాన్ని ఆమోదించినదని, అయితే ఆ మొత్తం అప్పిచ్చ చేయడానికి కాంగ్రెస్ నిధులు కేటాయించే వరకు వేచి ఉండాలని అంతర్జాతీయాభివృద్ధి సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. నిధులు లభింపచేయడంలో జాప్యం జరిగడంవల్ల పలు దేశాలు ఆందోళన ప్రకటించాయని సంస్థ వర్గాల వారు చెప్పారు.

అగ్నిప్రమాదంలో ముగ్గురి మృతి

మోకామే (బీహార్) ఏప్రిల్ 26 (పి టి ఐ)

ఇక్కడకు సమీపంలోఉన్న జాపూర్ గ్రామంలో సంభవించిన ఘోరమైన అగ్నిప్రమాదంలో ఒక స్త్రీ ఆమె ఇద్దరు పిల్లలు మాడిపోయారు. ఈ ప్రమాదంలో మొత్తం 125 ఇళ్లు దగ్ధమయ్యాయి ఆరు మేకలు కూడా అందులో మృతిచెందాయి అగ్నిప్రమాదానికి కారణం వెంటనే తెలియరాలేదు.

తమిళనాడు అసెంబ్లీకి కరుణానిధి ఎన్నిక సక్రమమేనని తీర్పు

మద్రాసు ఏప్రిల్ 26 (పి టి. ఐ)

అర్థాంతర ఎన్నికలలో సైదాపేట నియోజకవర్గంనుండి తమిళనాడు విధాన సభకు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఎన్నిక సక్రమమేనని మద్రాసు హైకోర్టు తీర్పు ఇచ్చింది.

ఈ నియోజకవర్గంలో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. రామలింగం పెట్టుకున్న పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

ఖమ్మం బాలికోన్నత పాఠశాలలో ఆడిటోరియం

ఖమ్మం, ఏప్రిల్ 26 (స్వవి)

ఆంధ్రా బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఇందిరాగాంధీ పేరిట నిర్మిస్తున్న ఆరుఖరీదులు ఆడిటోరియానికి పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ఈ నెల 28వ తేదీ వారు శంకుస్థాపన చేశారు. దీనికి 18 వేల రూపాయలు ఖర్చు అవుతుంది.

కలుషితాహారం వల్ల కేరళ మంత్రి గోవిందన్ నాయర్ కుమారునిమృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (పి టి. ఐ)

కేరళ రవాణా, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ ఎం. ఎస్. గోవిందన్ నాయర్ కుమారుడు శ్రీ నారాయణన్ నాయర్ ఢిల్లీలో కలుషితాహారంవల్ల మృతి చెందినట్లు భావిస్తున్నారు. నారాయణన్ నాయర్ వయస్సు 14 సంవత్సరాలు.

ఢిల్లీలోని మోడరన్ స్కూలులో చదువుతున్న శ్రీ నారాయణన్ నాయర్ తన మిత్రుడితో కలసి దగ్గరలో ఉన్న ఒక హోటల్‌కు వెళ్లారు అక్కడ ఆహారం తిన్న కొంత సేపటికి అతనికి వాంతులు తప్పింది ఆస్పత్రిలో చేర్చిన అనంతరం అతడు మృతి చెందాడు.

నారాయణన్ మృతదేహాన్ని కేరళ విమానంలో ఇక్కడికి తీసుకువస్తారు

కార్మిక సంఘాల పోటీ నివారణకు నియమావళి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 26

కార్మిక సంఘాలలో పోటీల నివారణకు అనుసరించవలసిన నియమాలను రూపొందించే బాధ్యత నాలుగు ప్రధాన కార్మిక సంఘాల ప్రతినిధులతో కూడుకున్న ఉప సంఘానికి అప్పగించారు.

1970 జూన్ నెలలోజరిగిన ఒక సెమినార్‌లో యూనియన్ల వరస్పర సంబంధాల విషయంలో పాటించవలసిన నియమాలను రూపొందించాలన్న అభిప్రాయం వచ్చినది అందు నిమిత్తం ఏర్పాటైన కమిటీ తొలి సమావేశం నిన్న కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షతన జరిగినది.

మొగల్‌తుర్రు- ఏలూరు మధ్య బస్సు సర్వీసు

హైదరాబాద్, ఏప్రిల్ 26

రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ వారు శనివారంనుండి మొగల్‌తుర్రు-ఏలూరు, తాడేపల్లిగూడెం-అనంతపల్లి మధ్య రెండు కొత్త బస్సులు ప్రవేశపెడుతున్నారు.

రాష్ట్రదేవాదాయ శాఖమంత్రి శ్రీ మూర్తిరాజు వీటికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఉదయం 6-45 గంటలకు మొగల్‌తుర్రు నుండి బయలుదేరే బస్సు నర్సాపూర్, పీమవరం, గణపవరం, చినమంద్రజోలను, జేబోలు మీదుగా మధ్యాహ్నం 12 గంటలకు ఏలూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఆదేబస్సు మధ్యాహ్నం ఒంటిగంటకు ఏలూరునుండి బయలుదేరి సాయంత్రం 6-15 గంటలకు మొగల్‌తుర్రు చేరుకుంటుంది

తాడేపల్లిగూడెంనుండి ఉదయం 5 గంటలకు బయలుదేరే బస్సు చినతాడేపల్లి కొమ్ముగూడెం మీదుగా ఉదయం 6 గంటలకు అనంతపల్లి చేరుకుంటుంది తిరుగు ప్రయాణంలో అదేబస్సు ఉదయం 7గంటలకు అనంతపల్లినుండి బయలుదేరి ఉదయం 8 గంటలకు తాడేపల్లిగూడెం చేరుకుంటుంది

గోలీగూడ బస్‌స్టేషన్ క్యాంటీన్ మూసివేత

గోలీగూడ బస్‌స్టేషన్‌లోని ఫలహారశాలను తాత్కాలికంగా మూసివేసినట్టు ఆర్. టి. సి. పౌరసంబంధాల శాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు క్యాంటీన్‌లో మరమ్మతులు జరుగుతున్నందున ఈ చర్యగైకొన్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు

రాష్ట్రాల సరిహద్దులపై పునః పరిశీలన ప్రసక్తి లేదు

లోక్‌సభలో మంత్రి మిర్దా ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (యు ఎన్. ఐ)

రాష్ట్రాల సరిహద్దులను మొత్తంగా పునః పరిశీలించే ప్రసక్తి లేదని హోమ్ శాఖ సహాయ మంత్రి రామ్‌నివాస్ మిర్దా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

అస్సామ్-నాగా రాష్ట్ర సరిహద్దు వివాదానికి సంబంధించి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా ప్రకటించారు

సాయుధ పోలీస్ బలాల ఉపసంహరణకు సంబంధించి అస్సామ్, నాగా రాష్ట్రాల మధ్య నలభాదారు ఒక ఒప్పందం కుదిర్చిన ఫలితంగా ఉద్రిక్తత సడలినదని, ఇప్పుడు పరిష్కార మార్గాన్వేషణకై ఆ వివాదాన్ని ఆ సంభాదారు పరిశీలిస్తున్నారని శ్రీ మిర్దా చెప్పారు.

డీలక్స్ రైలు బ్రేక్ వ్యాన్ లూటీకి యత్నం

నాగపూర్, ఏప్రిల్ 26 (యు.ఎన్.ఐ)

మద్రాస్-ఢిల్లీ డీలక్స్ రైలు బ్రేక్‌వ్యాన్‌లోని సొమ్మగిని దోచుకోవడానికి మొన్న కొంతమంది యత్నించారని వారికోసం పోలీసులు అన్వేషిస్తున్నారని అధికారులు తెలిపారు

మంగళగిరి గేటు సమీపాన రైలును ఆపివేసి బ్రేక్‌వ్యాన్ తలుపులు వగలగొట్టి కోన్ని పార్సిళ్లు దోపిడి అయితే గొడవ జరిగేలోగానే పార్సిళ్లనుకూడా వదలిపెట్టి వారు పరుగెతుకుపోయారు ఆ ముఠాలో మొత్తం ఐదుగురు ఉన్నారని పోలీసులు చెప్పారు. ఆనందపుటవనల్ల రైలు 20 నిముషాలసేపు ఆగిపోవలసి వచ్చినది.

వేసవి పూర్తయ్యేలోగా హరిజన గృహాల నిర్మాణం ముగింపు

కరీంనగర్, ఏప్రిల్ 26 (స్వ.వి.)

కరీంనగర్ జిల్లాకలెక్టర్ అధ్యక్షతన పెద్దపల్లి, మంథని సుల్తానాబాద్, మహాదేవపురం బ్లాకులతో కూడుకున్న డివిజన్ స్థాయి సమావేశం జరిగినది. కలెక్టర్ బ్లాకులకు లక్ష్యాలను నిర్ణయించారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో హరిజన కాలనీల నిర్మాణ కార్యక్రమం వేగమును సమీక్షించారు వేసవి పూర్తయ్యేలోగా ఆ ఇళ్ళ నిర్మాణం పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు

బరౌని ప్రాంతంలో వడదెబ్బ తాకి ఆరుగురు పిల్లల మృతి

బరౌని ఏప్రిల్ 26 (పి. టి. ఐ)

బరౌని ప్రాంతంలో గడచిన మూడు రోజులుగా వడదెబ్బతాకి కనీసం ఆరుగురు పిల్లలు చనిపోయారు గతవారం రోజులుగా ఈ ప్రాంతంలో తీవ్రమైన వడ గాడ్పులు వీచుతున్నాయి.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

26-4-72

పంజాబ్‌సన్నలు	95-00	105-00
చప్టి "	75-00	85-00
పచ్చ "	84-00	90-00
పసుపు	205-00	235-00
కందులు	115-00	120-00
ఎర్రకందులుచిన్నవి	100-00	105-00
పెసలు	150-00	160-00
మినుములు	180-00	200-00
శనగలు	90-00	108-00
ఉలవలు	68-00	70-00
బెలము	100-00	140-00
గజ్జలు	70-00	75-00
తెదలు	80-00	82-00
మక్కజొన్నలు	75-00	78-00
మిర్చి	250-00	315-00
చింతపండు	180-00	185-00
ఎర్రిగడ్డ	45-00	65-00
ఉల్లిగడ్డ	18-00	23-00
గోధుమలు	95-00	110-00
కుసుమిలు	85-00	94-00
నువ్వులు	250-00	275-00
ఇలాతి పలుకులు పెద్దవి	195-00	196-00
అముదాలు	118-00	119-00
పెద్ద కందిపప్పు	168-00	172-00
చిన్న కందిపప్పు	150-00	161-00
మినప పప్పు	250-00	278-00
పెసర పప్పు	210-00	225-00
శనగ పప్పు	120-00	124-00
సిరిశనగ పప్పు	155-00	156-00
దనియాలు	155-00	165-00
ఇలాతికాయ	125-00	130-00
కొత్త సాంబలు	145-00	150-00
పాత సాంబలు	165-00	180-00

రక్తపుపోటు స్వల్పంగా పెరిగినా హృద్రోగ ప్రమాదం

సాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 26 (ఏ పి)

రక్తపుపోటు స్వల్పంగా పెరిగినా, అధికంగా హృద్రోగానికి దారితీయవచ్చునని అమెరికాలోని హృద్రోగ చికిత్సానిపుణులు హెచ్చరించారు.

రెండుకోట్ల మంది అమెరికనుకు ఈ లోపం కలదు కాని వారిలో అధిక సంఖ్యాకులకు తమకు ఈ వ్యాధి ఉన్నట్టు తెలియదని తాము ఆరోగ్యంగా ఉన్నామనే భావిస్తున్నారనీ ఈ నిపుణులు చెప్పారు

రక్తపుపోటు మామూలు స్థాయికంటే ఎవరెవరికి ఎంత మోతాదులో అధికంగా ఉన్నది పరిశీలించి తెలుసు కొనడానికి దేశవ్యాప్తంగా ఒక కార్యక్రమాన్ని అమలు జరుపడానికి చర్యలు గైకొంటున్నామనీ చర్చిలవద్ద మార్కెట్లవద్ద పీడి మొగలలో డాక్టరను నియమించి పీడితులైన వారి నందరినీ పరీక్షించదలచామని వారు చెప్పారు

ఓహియోలోని క్లీవ్‌ల్యాండ్ వైద్యశాలలో హృద్రోగం చికిత్సకై వచ్చిన వారిని పరీక్షించగా రక్తపు పోటు పెరుగుదలయే ఈ వ్యాధులకు కారణమని తేలినట్లు అమెరికన్ హృద్రోగ నిపుణుల సమావేశంలో ఒక నిపుణుడు వెల్లడించారు. ఈ పెరుగుదల ఎక్కువగా ఉండవలసిన అవసరం లేదనీ, మామూలు స్థాయికంటే కొద్దిగా పెరిగినా ఇది ఆందోళన తరమేననీ వారు అన్నారు

అధిక సంఖ్యాకులకు ఈ వ్యాధి సంక్రమించి ఇది విపరీతంగా వ్యాపిస్తున్నది కాబట్టి ఈ వ్యాధి నిర్మూలనకై పెద్ద ఎత్తున కార్యక్రమం ప్రారంభించవలసిన అవశ్యకత కలదని డాక్టర్ పేజ్ అన్నారు

శరీరంవివరీతంగా లావెక్కడం, వివరీతంగా సిగరెట్లుతాగడం లోజనంలో ఉప్పు ఎక్కువవాడడం, శరీర వ్యాయామం లేకపోవడంమనోవ్యాకులతవిచారము ఉద్రిక్తత ఇవిఅధికావరకు రక్తపుపోటునుపెంచుతాయి రక్తపుపోటు అధికమయినందువల్ల హృద్రోగ ప్రమాదం ఏర్పడుతుంది

ఏది ఏమయినా ప్రజలు తమ రక్తపుపోటు స్థాయిని గురించి ఎప్పటికప్పుడు తెలుసుకొంటూ ఉండడం ఎంతయినా అవసరం" అని డాక్టర్ పేజ్ అన్నారు.

నాలుగు కోట్ల మేర అదనపు పన్నులతో రాజస్థాన్ బడ్జెట్

జైపూర్ ఏప్రిల్ 26 (పి టి ఐ)

4 కోట్ల రూపాయల మేరకు అదనపు పన్నులను రాజస్థాన్ ఆర్థిక మంత్రి శ్రీ చందస్‌మల్ జైన్ నేడు 1972-73వ సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతిపాదించారు

బడ్జెట్‌ను నేడు రాష్ట్ర విధాన సభకు సమర్పించారు

పట్టాలు వైఢూర్యాలు దేశీసాలా బీర్, ఇతర మత్తు పానీయాలు ఆహారధాన్యాలు రసాయనిక ఎరువులపై అమ్మకంపన్ను హెచ్చిస్తున్నట్టు . మంత్రి ప్రకటించారు దీనివల్ల 2 కోట్ల 43 లక్షల ఆదాయం లభిస్తుంది.

మోటారు వాహనాల పన్ను, ఇరిగేషన్ రేట్లు హెచ్చింపువల్ల కోటి 56 లక్షల అదనపు ఆదాయం లభిస్తుందని భావిస్తున్నారు

బడ్జెట్‌లోని 27 కోట్ల 94 లక్షల లోటును కేంద్రం నుండి ప్రత్యేక సహాయం ద్వారాను అదనపు వనరులద్వారాను భర్తీ చేయవచ్చునని భావిస్తున్నట్టు ఆయన తెలియ జేసారు.

విలేజిలెవల్ వర్కర్ల హోదా గ్రామాభివృద్ధి అధికార్లుగా పెంచే యోచన

ఖమ్మంలో గ్రామసేవకుల భవనానికి శంకుస్థాపనచేస్తామంత్రి హయగ్రీవాచారి ప్రకటన

హైదరాబాద్ ఏప్రిల్ 26

పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ఈ నెల 28వ తేదీన ఖమ్మంలో ఆంధ్రప్రదేశ్ గ్రామసేవకులు గ్రామసేవికల అసోసియేషన్ భవనానికి శంకుస్థాపన చేశారు దీనికి పార్థసారథి భవనం అని పేరుపెట్టారు. ఈ భవన నిర్మాణానికి 25 000 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా ఈసందర్భంలో ఏర్పాటైన సభలో మంత్రి ప్రసంగిస్తూ గ్రామసేవకులు గ్రామ సేవికల పదవులను గ్రామ అభివృద్ధి అధికార్లుగా మార్చే విషయమై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని చెప్పారు. వీరి సమస్యలు తనకు బాగా తెలుసని వారి పరిస్థితులను చక్కబరచడానికి వారి సమస్యలు ఉన్నతాధికార సంఘం పరిశీలించే విషయమై తాను ప్రయత్నము చేయగలనని ఆయనహామీయిచ్చారు వెంగళరావు కమిటి నివేదిక అధారంగా పంచాయతీరాజ్ సంస్థలలో ఎన్నికలు నిర్వహించే విషయంలో మార్పులు తీసుకొనే దానికి ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన తెల్పారు

జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి ఈ సభకు అధ్యక్షత వహించారు. అంతకు ముందు ఈ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. అనంతరామన్ నివేదిక చదివారు. గ్రామసేవకులు గ్రామసేవికలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరించి చెప్పారు

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్. భువనసుందరిరెడ్డి జిల్లా అడ్‌హాక్ కమిటి అధ్యక్షుడు శ్రీ యల్ నరసయ్య కానన సభ్యుడు శ్రీ శాస్త్రయ్య కూడా ఈ సభలో ప్రసంగించారు.

గంగాధర సమితి అధ్యక్షుడుగా కృష్ణారెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 26 (స్వ వి)

గంగాధర పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ ఎ. కృష్ణారెడ్డి ఎన్నికైనారు. తర్వాత గండిగోపాలరావు పేటలో ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతమిచ్చారు.

తంతి తపాలా శాఖ

దిగువతెల్పిన పనులకు ఐటమ్స్ 1నుండి 4వరకు 10-5-72తేదీ సాయంత్రం 3గంటలవరకు ఐటమ్ నెం; 5కు 12-5-72 తేదీవరకు: సివిడబ్ల్యుడి మరియు రాష్ట్రీయ రహదార్లు, ఎమ్ఇఎన్, రైల్వేల శాఖలలో అనుమతిపొంది అర్హులైన వారినుండి రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్‌డివిజన్ (పిఅండ్‌టి) ఇందిపేం: 3-4-847 బర్కత్‌పుర, హైదరాబాద్-27 ఆఫీసు వారు సీలువేసిన ఐటమ్‌రేటు టెండర్లు కోరుచున్నారు

| పని పేరు | అంచనా విలువ | ధరావ

దీపక్
నేడు ఉదయం 11-30 ఆట
గృహలక్ష్మి
భానుమతి, నాగేశ్వరరావు, పద్మనాభం
సూర్యకాంతం

సుదర్శన్
ఎయిర్ కూలర్
నేడే చూడండి
ఉదయం 11-30 గం.
మొదటిసారి ఉదయం ఆటలు
ఇద్దరు మిత్రులు
(కొత్త ప్రింటు)
తా: ఎ. నాగేశ్వరరావు రాజసులోచన
జి. వి. సరోజ శారద పద్మనాభం
రమణారెడ్డి, సూర్యకాంతం
స్త్రీలకు ప్రత్యేక తరగతి 60 పైసలు

14వ సంయుక్త వారం
పి. ఎన్ ఆర్, పిక్చర్స్ సమర్పించు
పెళ్లిచూపులు
(ఇంటర్నేషనల్ హిట్)
దర్శకత్వం: కె. ఎస్ ఆర్ దాస్
రామకృష్ణ, జ్యోతిలక్ష్మి హిట్స్
దీపక్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు 2-30, 6-30, 9-30
మోతిమహల్ శ్రీమహల్
నెల్లూరు రాయచూర్
భారత్ విక్టరీ సత్యనారాయణ
గిరి సిద్దిపేట నారాయణపేట

5వ సంయుక్త వారం
సామీరిపాలెం
నిర్మాత: కె. ఎస్ రామారావు
దర్శకత్వం: కె. విశ్వనాథ్
సంగీతం: టి. చలపతిరావు
సంగమ్
హైదరాబాద్
ఆటలు: మ. 2-30, 6-00, 9-30
చిత్రాణి-సికిందరాబాద్
2-00, 6-00, 9-30
శ్రీనివాస్-వరంగల్

44వ సంయుక్త వారం
ప్రేమనగర్
నిర్మాత: డి. రామానాయుడు
రామేశ్వర్ టాకీస్
మిర్యాలగూడ
రోజూ 2-30 6-00 9-30
తస్వీర్ మహల్-గాజులకొండ
జగదీశ్-వనపర్తి
మొహియుద్దీన్-గంగావతి
అశోక్-మెదక్
— సత్యకాంత —
ముత్యాలలో ప్రేమనగర్ శతదినోత్సవంలో కళాకారులు పాల్గొనిన వివిధ విశేషాలు పొందుపరుస్తున్నదిగా దర్శనమిస్తుంది

పచ్చనెలనుండి
క్రొత్తగా 60 రైళ్లు
న్యూఢిల్లీ ఏప్రిల్ 26
పచ్చనెల నుండి భారత రైల్వేలు కొత్తగా పది దూర ప్రయాణపు రైళ్లనూ 50 నడుస్తున్న రైళ్ళనూ ప్రవేశపెడుతున్నాయి కొత్తగా ప్రవేశపెట్టబోతున్న దూరప్రయాణపు రైళ్ళలో న్యూఢిల్లీనుంచి బొంబాయి సెంట్రల్ సేవన్ కు వెళ్ళే రాజధాని ఎక్స్ప్రెస్ బొంబాయి వి. టి నుంచి బీనాకు వెళ్ళేజనతా ఎక్స్ప్రెస్ ఉన్నాయి వీటిని వారానికి రెండుసార్లు నడుపుతారు లక్నో ఢిల్లీలోదమ్ల మధ్య వారానికి మూడుసార్లు మరో ఎక్స్ప్రెస్ రైలును నడుపుతారు వేసవి కాలంలో ప్రయాణికుల రద్దీని తట్టుకొనేందుకు ప్రవేశపెట్టబడ్డున్న ఈ రైళ్ళను మే 1వ తేదీనుంచి జూలై 14వ తేదీవరకు నడుపుతారు
14 మెయిల్ ఎక్స్ప్రెస్ రైళ్ళతోనహా 31 రైళ్ళ ప్రయాణకాలాన్ని 45 నిముషాలు తగ్గిస్తున్నారు వీటిలో దాదర్- వారణాసి మధ్య- బెంగుళూరు హౌరా- బొంబాయి హైదరాబాద్-మద్రాసు హౌరా- హైదరాబాద్ ఎక్స్ప్రెస్ రైళ్ళు ఉన్నాయి

దంతక్షయాన్ని నివారించే 'గమ్'
మద్రాసు, ఏప్రిల్ 26
అమెరికన్ శాస్త్రజ్ఞులు తయారు చేసిన ఒక రుచికరమైన "మాయి గ్ గమ్" దంత క్షయాన్ని నివారించగలదో లేదో తెలుసుకొనేందుకు బాలలపై పరీక్షలుజరుపుతున్నారు
ఈ 'గమ్'లో సోడియమ్ ఫ్లుయోరైడ్ సమ్మేళనం ఉంటుంది జిమి గ్ హామ్ ఆలబామా లోని ఆలబామా విశ్వవిద్యాలయంలో డాక్టర్ సిడ్నీ బి పిన్ జరిపిన పరిశోధనలలో వయోగళాంతరములలో దంత క్షయాన్ని ఇది తగ్గించింది మనుష్యులకు కూడా ఇది ఉపయోగపడేదీలేనిది తెలుసుకోవాలని డాక్టర్ పిన్ అన్నారు ప్రయత్నిస్తున్నారు
చిన్నపిల్లలు గుడ్డివారికై ఉన్న ఫారిడా స్కూలులో చదివిన 600 మంది బాలలను దీని పరీక్షకోసమై డాక్టర్ పిన్ ఎంపిక చేశారు సరిగా నాలుగు బృందాలుగా విభజించారు ఒక్కొక్కదానికి చక్కెరలేకుండా ఫ్లోరైడ్ తోకూడిన గమ్ ఇచ్చారు (కొన్ని పరిస్థితులలో చక్కెర దంత క్షయానికి దారి తీసుకుపోతుంది) రెండవ బృందం వారికేమో చక్కెర ఫ్లోరైడులేని చూయింగ్ గమ్ల నమూనాలు మూడవ బృందానికేమో చక్కెర గానీ ఫ్లోరైడు గానీ లేని గమ్ ఇస్తారు ఇకపోతే నాలుగవ బృందానికి అసలు ఏ 'గమ్'నూ ఇవ్వరు
పిల్లలందరూ స్కూలు గదులలో ఒకే రకం ఆహార పానీయాలతో ఒకే విధానంలో వెళుతుతుంటారు గనుక దంత క్షయంలో ఏవైనా పెద్ద తేడాలుంటే అవి నమిలిన గమ్లలో చేరాలవల్ల అని నిర్ధారణ అయిన పరిశోధకుడు అభిప్రాయం అమెరికాలోని దంత పరిశోధన జాతీయసంస్థకు చెందిన జాతీయ దంత పథకం కార్యక్రమం ఆధ్వర్యంలో ఈ పరిశోధన జరుగుతున్నది.

సరస్వతీ సాహిత్య కళా మండలి
హైదరాబాద్ ఏప్రిల్ 26
సరస్వతీ సాహిత్య కళా మండలి సర్వసభ్య సమావేశము జరిగి ఈ క్రింది వారు ఎన్నికైనారు
శ్రీ యస్. టి. మోహన్‌రెడ్డి శ్రీ జి. నరసింగరావు గు ప, శ్రీ యస్. దశరథ్ శ్రీ వి. ఓటాల్ ముదిరాజ్ శ్రీ కె. ప్రకాశ్ రావు పద్మ (సలహాదారులు)
అర్థశుడు వి. ప్రహ్లాద్ బాబు ఉపాధ్యక్షులు: ఎ. సూర్యనారాయణగౌడ్ సి. రామారావు (ప్రధాన కార్యదర్శి) టి. మోహన్ రెడ్డి, ఉప కార్యదర్శులు: పి. సదానంద్ గౌడ్ జి. రాజచంద్రి, కోశాధికారి: ఎల్. యస్. లాలదాసుగౌడ్ ఆర్గనైజింగ్ కె. వీరస్వామి ఆటల కార్యదర్శి డి. ఆశోక్‌రెడ్డి కార్యక్రమ నిర్వాహక సభ్యులు ఎ. లక్ష్మణ్ గౌడ్ యమ్. అనంతరావు, నిర్వాహక దర్శకులు: కె. లీలావతి గౌడ్, ఎన్. సదా

బాన్సువాడ ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు
బాన్సువాడ ఏప్రిల్ 26
బాన్సువాడలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు సమావేశమై ఈ క్రింది వారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు
అర్థశుడు శ్రీ యం. వెంకటేశ్వర్ రెడ్డి, సహాధ్యక్షుడు శ్రీ అశోక్ కుమార్ ఉపాధ్యక్షులు శ్రీ జి. నర్సింహారావు శ్రీ వె. రామమోహనరావు కార్యదర్శి శ్రీ డి. రామకృష్ణారావు సహాయ కార్యదర్శులు కుమారి లక్ష్మీదేవి, శ్రీ టి. హన్మాండ్లు ఆర్థనైజింగ్ కార్యదర్శులు శ్రీ కె. మోహన్ రెడ్డి, శ్రీ యం. వెంకటేశ్వర్‌రావు శ్రీ జి. బాలయ్య, శ్రీ టి. రామాగౌడు. ఆర్థిక కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు, ఆర్థిక సంఘ సభ్యులు శ్రీ వి. జగన్నాథం శ్రీ చిరంజీవులు పబ్లిసిటీ కార్యదర్శి శ్రీ ముజవర్ అలీ సలహాదారు సభ్యులు శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ పాండురంగం.

త్రిచూర్‌లో కాంగ్రెస్, విప్లవ మార్క్సిస్టుల మధ్య కొట్లాట
త్రిచూర్ ఏప్రిల్ 26 (పి. టి. ఐ)
ఇక్కడకు సమీపంలోని ఒలాంకర గ్రామంవద్ద మార్క్సిస్ట్ విప్లవకారుల వర్గానికి (ఆర్యన్‌వర్గం) కాంగ్రెస్ కార్యకర్తలమధ్య మొన్న జరిగిన కొట్లాటలో ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలు గాయపడ్డారు
గోడలపై ప్రచార వ్రాతలు అంటించే విషయంలో వివాదం ఉత్పన్నమై కొట్లాట జరిగినట్లు తెలిసింది.
గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు.

కళ్యాణ
నేడే చూడండి
ఉదయం 11-30 గంటకు
కీలు బొమ్మలు
(కొత్త ప్రింటు)
తా: అమున, జగయ్య, వాసంతి గీతా బలి కన్నాంబ, గుమ్మడి, చలం, రాజబాబు

సుధ-కాలిబండ
నేడే చూడండి
ఉదయం 11-30 గంటకు
మొదటిసారి ఉదయం ఆటలు
రైతే రాజు
(కొత్త ప్రింటు
తా: కాంతారావు, అంజలీదేవి, గీతాంజలి రాజబాబు

అప్సర-కాలీదర్వాజా
నేడేచూడండి
ఉదయం 11-30 గంటలకు
ఉండమ్మాబొట్టుపెడతా
తా: కృష్ణ అమున నాగభూషణం జానకి, నాగయ్య, సూర్యకాంతం

బాలాజీ-మూసీరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-00 గంటలకు
కీలు గుర్రం
(కొత్త ప్రింటు)
నాగేశ్వరరావు, అంజలి

సాగర్-హైదరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-30 గంటకు
ఎవరు మొనగాడు
తా. కాంతారావు, జానకి రామ్మోహన్ రాజశ్రీ చలం, మీనాకుమారి

11వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
బీదలపాట్లు
త్రిచూర్‌లో కాంగ్రెస్ విప్లవ మార్క్సిస్టుల మధ్య కొట్లాట
వెంకటేశ్వర-నల్గొండ
సాయిబాబా-గద్వాల్
సత్యసాయి-కొత్తపురం
తదుపరి మార్పు:
విజయలక్ష్మి అమర్
అమీర్‌పేట చిలకలగూడ
హెచ్ యమ్ యస్ చిత్రమందిర్-గంగావతి

జాఫ్నాలో పది లక్షల విలువ బంగారం చోరీ
పరిశోధనలో భారత సహాయానికి శ్రీలంక యత్నం
కొలంబో, ఏప్రిల్ 26 (యు.ఎన్ ఐ)
జాఫ్నా పట్టణంలో గత నెల జరిగిన పెద్ద చోరీ కేసును పరిష్కరించడంలో భారత సహాయాన్ని కోరాలని శ్రీలంక పోలీసులు నిర్ణయించుకున్నట్లు తెలిసినది
వస్త్రపులు కదువపెట్టుకొని వడ్డీకి అప్పు ఇచ్చే ఒక దుకాణంలో పది లక్షల రూపాయల విలువకల బంగారం ఆభరణాలు చోరీ అయినాయి జాఫ్నా చరిత్రలోనే అంత పెద్ద దొంగతనం జరగలేదు
ఆ కేసులో నలుగురిని అరెస్టు చేసి చోరీ చేసిన సొమ్మును కూడా కొంత పోలీసులు వశపరచుకున్నారు అయితే ఆ ముఠా నాయకుడు మిగతా సొమ్ముతో భారత దేశం పారిపోయిఉండవచ్చని అనుమానిస్తున్నారు

మైసూర్ శ్రేయస్సుకు విరుద్ధంగా వర్తించేది లేదని ఉర్స్ హామీ
బెంగుళూరు ఏప్రిల్ 26 (పి టి ఐ)
చర్చలద్వారా కృష్ణా నదీ జలాల వివాదాన్ని పరిష్కరించుకోవడానికి జరిపే యత్నంలో "రాష్ట్ర శ్రేయస్సుకు విరుద్ధమైన పనేమీ" చేయబోనని మైసూర్ ముఖ్యమంత్రి దేవరాజ్ ఉర్స్ నిన్న ఇక్కడ చెప్పారు
టెబ్బునల్ ప్రమేయం లేకుండా నదీ జలాలవివాదపరిష్కారానికి యత్నించటం గురించి ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు వీరేంద్ర పాటిల్ చేసిన ప్రకటనకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు
భారత దేశంలో మైసూర్ అంతర్భాగమని మరొక రాష్ట్రాలతో సత్సంబంధాలున్నప్పుడే మైసూర్ శ్రేయస్కరమనీ తమ విశ్వాసమైన అభిప్రాయం చెప్పారు
శ్రీ పాటిల్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు "ఒంటెటు విధానం" అనుసరించి ఉండివున్నది కాని ఆ విధాన ప్రకారం "మనకెవరు పేటు జరగలేదనిపించుకున్నారు
ముఖ్య పబ్లిక్ వర్క్స్ మంత్రిగా, ఆ తరువాత ముఖ్యమంత్రిగా శ్రీ పాటిల్ ఉండి కూడా కర్ణాటక ప్రభుత్వం ఆ విధానాన్ని పరిష్కరించలేక పోయారని శ్రీ ఉర్స్ అన్నారు.

అగ్ని ప్రమాదంలో ఎనిమిది మంది మృతి
గోరఖ్‌పూర్ ఏప్రిల్ 26 (పి టి ఐ)
ఉదయోయాజిలా లెదుపూర్ గ్రామంలో గత ఆదివారంనాడు సంభవించిన అగ్ని ప్రమాదంలో ఎనిమిది మంది సజీవంగా దహనమై పోయిన దుర్ఘటన నిన్న ఇక్కడ తెలియవచ్చినది
ఆ ప్రమాదంలో పది పశువులు కూడా మంటలలో ఆహుతి అయిపోయాయి 60 వేల రూపాయల విలువకల ఆస్తి నష్టమైనది

జగిత్యాలలో నీటికొరత నివారణకు పది వేల మంజూరు
జగిత్యాల, ఏప్రిల్ 26
జగిత్యాల పట్టణములో మంచినీటి ఎద్దడి ఏర్పడినది బావులలో నీరులేక ఎబలు పడేబాధలు గమనించి మునిసిపల్ కౌన్సిల్ బావులలో పూడిక తీయించటానికి లోకు చేయించటానికి పదివేల రూపాయలు మంజూరుచేసినది ప్రతి వీధిని దర్శించి ఆ వీధిలో ఏ బావి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందో అటువంటి బావులను చేపటి పూడిక తీయించుటకు తీర్మానించారు
ఈ కార్యక్రమము మునిసిపల్ వైస్ చైర్మెన్ శ్రీ రాయంచ ప్రభాకర్‌రావు అన్నగించారు ఇప్పటికి పట్టణములో 250 బావులలో పూడిక తీయటము లోకు చేయించారు

వినోదయాత్రాసంస్థ డైరెక్టర్ బోర్డు పునర్వ్యవస్థీకరణ
న్యూఢిల్లీ ఏప్రిల్ 25
భారత వినోద యాత్రాభివృద్ధి సంస్థ డైరెక్టర్లబోర్డు పునర్వ్యవస్థీకరించి ఐదింటి ఈ సంస్థ అధ్యక్షులను సంప్రదించిన మీదట ఏర్పాటైన నూతన డైరెక్టర్ల బోర్డు గతమాసం 28వ తేదీ నుంచి రెండు సంవత్సరాలపాటు పదవిలో ఉంటుంది

షాద్‌నగర్ సమితిలో మంచినీటి ఇబ్బంది నివారణకై విజ్ఞప్తి
(ఆంధ్రభూమి విలేకరి)
మహబూబ్‌నగర్ ఏప్రిల్ 26
మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ అమర్ నాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది
దాన సభ్యత్వ సభ్యులు శ్రీ రాందేవ్ రెడ్డి జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ కె. రాంచందర్‌రెడ్డి జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ అలీముద్దీన్ ఇంజనీర్ జిల్లా సోషియో ఎకనామిక్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఫజుల్లా, పంచాయతీ శాఖ ఇంజనీర్ శ్రీ ఎమ్ జి ఎ రహీమ్ మొదలైనవారు సమావేశంలో పాల్గొన్నారు
గ్రామాలలో మంచినీటి వసతులు ఎలా ఉంటాయి లేనిచో బావులలోని నీరు ఎండిపోవడంవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామ పంచాయితీ సభ్యులు సమితి అధ్యక్షునికి తెలియచేసారు నీటి సమస్య నివారణకై అధికారులు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు
ఈ విషయంలో తాను జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా కలెక్టరికి తెలియచేయగలనని పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ అమర్‌నాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు
శ్రీ కాశీశ్వరరావు ప్రసంగించారు

ఆకాశవాణి
శుక్రవారం
28-4-1972

హైదరాబాద్-ఎ
(ప్రసారము 1)
ఉ॥ 6-00 వందేమాతరం 6-02 అంగములో బాలలు 6-04 మంగళధ్వని 6-10 భక్తిరంజని 6-40 నూకి ముకుందశి 6-45 వాద్య సంగీతం 6-55 పాడి-పంట 7-02 అంగములో బాలలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో బాలలు 7-15 గాంధీ మార్గము 7-25 నటకీర్తి నం 7-45 గానసుధ 8-00 హిందీలో బాలలు 8-10 అంగములో బాలలు 8-20 మారెళ్ళ శేషరావు: వయొలిన్ 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.
(ప్రసారము 2)
మ॥ 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో బాలలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 వాద్య గోష్ఠి 1-30 తరువాత మందలి స్త్రీల కార్యక్రమం 1-55 వాతావరణ సూచన 2-00 అంగములో బాలలు 2-10 ప్రసార సమాప్తి.
(ప్రసారము 3)
సా॥ 6-30 వి ఎల్ వేదగిరి వయొలిన్ 6-45 ప్రసార విశేషాలు 6-50 అంగములో బాలలు 6-55 పాంతియ బాలలు 7-15 ఉర్దూలో బాలలు 7-25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం 7-30 గ్రామసీమలు 7-00 అనగ అనగ కథానికి పిల్లలు 7-05 తెలుగులో బాలలు 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 చిత్రసీమ 8-00 నడుస్తున్న చరిత్ర 8-10 విరామ సంగీతం 8-15 మారెళ్ళ శేషరావు: వయొలిన్ 8-45 హిందీలో బాలలు (కడివ మాత్రము) అంగములో బాలలు 9-15 భారతధారతి 9-30 కుశలవ జననం (కరా కాలక్షేపం) 10-30 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి
(ప్రసారము 1)
ఉ॥ 6-30 వందేమాతరం 6-41 తుళ్ళూరి అల్లా తేరేనాం 7-00 హిందీలో బాలలు 7-02 విరామ సంగీతం యువతకై 7-05 కర్ణాటక సంగీతం 7-20 ముఖాముఖి 7-30 నేత్రకార్యక్రమము 7-35 పల్లెగానం 7-45 రేడియో కళాశాల 8-10 కర్ణాటక సంగీతం 8-25 చిత్రసీమ 8-50 ఉర్దూలో బాలలు 9-00 మానిక్ వర్మ 9-30 ప్రసార సమాప్తి.
(ప్రసారము 2)
మ॥ 2-00 వాద్య సంగీత 2-10 హిందీలో బాలలు 2-20 పల్లెగానం 2-30 ఇంగ్లీషు పాఠాలు 3-00 హిందీలో బాలలు 3-02 ప్రసార సమాప్తి.
(ప్రసారము 3)
సా॥ యువతకై 5-30 సుగమ సంగీత 5-45 పల్లెగానం 6-05 హిందీలో బాలలు 6-10 పాశ్చాత్య సంగీతం 7-00 హిందీలో బాలలు 7-02 నేడు కార్యక్రమం 7-05 లలిత సంగీతం 7-20 చిత్రసీమ 7-50 గజటూపదం 8-00 హిందీలో బాలలు 8-02 విరామ సంగీతం 8-05 మరాఠీ కార్యక్రమము 8-35 ప్రాంతీయ వార్తలు నేడు 8-45 హిందీలో బాలలు 9-00 పల్లెగానం 9-15 ఉర్దూలో బాలలు 9-30 ఇంగ్లీషు ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన, ప్రసార సమాప్తి

మధిర, ఖమ్మంలలో హరిజన,విముక్త జాతుల వారికి ఇళ్ళస్థలాలు
(ఆంధ్రభూమి విలేకరి)
ఖమ్మం, ఏప్రిల్ 26
హరిజనులు, విముక్త జాతుల కుటుంబాలకుచెందిన 430 మందికి ఇళ్ళస్థలాలు కేటాయించడానికై మధిర ఖమ్మం తాలూకాలలోని మదువల్లి గోవిందపురం రఘునాథపాలెం గ్రామాలలో 98 వేల రూపాయల వ్యయంతో 35 ఎకరాల భూమిని గత నెలలో సాంఘిక సంక్షేమశాఖ కొనుగోలు చేసారు గత నెలలో 410 మంది బలహీనవర్గ కుటుంబాలవారికి గృహ నిర్మాణానికై 41 వేల రూపాయల ఆర్థికసహాయం అందచేసారు

శ్రీ రామచంద్రరావు ప్రసంగించారు
మే దినోత్సవంనాడు పాకిస్తాన్‌లో సెలవు
న్యూఢిల్లీ ఏప్రిల్ 26 (యు ఎన్ ఐ)
మే దినోత్సవ సందర్భంగా మే ఒకటవ తేదీన పాకిస్తాన్ అంతటా సెలవు పకటించినట్లు పాక్ రేడియో తెలిపింది
అధికారికంగా మే దినోత్సవం జరపాలని కూడా పాక్ ప్రభుత్వం నిర్ణయించింది

అంజయ్య ప్రభృతులకు సన్మానం
హైదరాబాద్ ఏప్రిల్ 26
పద్మశాలి మిత్రమండలి ఇటీవల కార్మిక ఉపాధికల్పనాశాఖామంత్రి టి. అంజయ్య చేతనూ శాఖా మంత్రి జి. రాజారాం కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్ నారాయణ నాగంకిష్టప్ప పి ఎస్ రావులను సన్మానించింది ఈ సభకు శ్రీ తుమ్మల సత్యయ్య అధ్యక్షత వహించారు
నిరుద్యోగము నిటికొరత తదితర సమస్యలను గురించి పద్మశాలియుల యిక్కట్లను గురించి శ్రీ లేగురు విశ్వనాథ్ అధ్యక్షులు శ్రీ గొట్టిపుల ముదగిరి ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ శ్రీ ఎస్ ఎల్లయ్య ప్రసంగించారు
కార్మిక ఉపాధి కల్పనాశాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య ఈ సమస్యలను పరిశీలించగలమని చెప్పారు
తదుపరి చేనేత శాఖామంత్రి శ్రీ రాజారాం పద్మశాలియుల అర్థిక పరిస్థితిని గూర్చి మాట్లాడుతూ సహకారసంఘాలనుబలపర్చని పక్షంలో 80 లక్షల చేనేత కార్మికులు ఉపాధిని కోల్పోదురని అన్నారు
వెనుకబడిన తరగతుల సంఘకుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్గాలకు ప్రభుత్వంవారు తగినన్ని రక్షణలు సమకూర్చి పలిసిందిగా కోరారు
గ్రామీణ వాతావరణంలోని నివసించే వారికి సరియైన నాయకత్వం లేదనియు, విద్యావంతులు సహాయ పడకులు ముందుకు వచ్చి సరియైన నాయకత్వం పూని పాటుపడవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు
నిరుద్యోగ సమస్య గురించి శ్రీ ఎల్, నారాయణ. శ్రీ నాగంకిష్ట శ్రీ ఎ నర్సయ్య మాట్లాడారు సంఘ కార్యదర్శి శ్రీ గోవుల యాదగిరి వందన సమర్పణతో సమావేశం ముగిసినది

గిరిజన కాలనీకి మంత్రి హయగ్రీవాచారి శంకుస్థాపన
భద్రాచలం, ఏప్రిల్ 26 (పిటిఐ)
ఇక్కడికి సమీపంలోగల ట్వాకి చెరి గ్రామంలో గిరిజన కాలనికి రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి శంకుస్థాపన చేసారు
సత్యశైట్ కార్యక్రమంలో నిమగ్నులైన వారిని పట్టి పోలీసులకు అప్పగించవలసినదిగా అయిన ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులను కోరారు
భద్రాచలం తాలూకా గ్రామాలలో అయిన నిన్న గిరిజన కాలనికి శంకుస్థాపన చేసారు
ఒక్కొక్కటి 14 వేల రూపాయలు విలువచేసే 50 గృహాలను లంబాడీలకోసం బూర్గంపాడు తాలూకాలో నిర్మిస్తున్నారు
భద్రాచలం పెద్దయాత్రా కేంద్రం, ఇక్కడికి భక్తులు అత్యధికి సంఖ్యలో వస్తున్నప్పుడు మంచి నీటి సరఫరా పథకాన్ని విస్తరింప చేయడానికై వైద్య ఆరోగ్యశాఖను కోరినట్లు అయిన చెప్పారు.
పన్నుల బకాయిలు వసూలు చేయవలసిందిగా సర్పంచులను అయిన కోరారు. బకాయిలు ఎక్కువగా ఉండడంపట్ల మంత్రి హయగ్రీవాచారి అసంతృప్తి వ్యక్తపరిచారు

మంత్రి భీమరావు పోసాయి సందర్శన
హైదరాబాద్ ఏప్రిల్ 26
ఖమ్మంజిల్లాలో అగ్నిప్రమాదానికి గురి అయిన పోసాయి గ్రామాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖామంత్రి శ్రీ కె. భీమరావు ఇటీవల సందర్శించారు అగ్ని ప్రమాదంలో ఇళ్ళు ఆస్తి కోల్పోయిన 68 మందికి ఒక్కొక్కరికి యాభై రూపాయలు మంత్రి పంపిణీ చేసారు అగ్నిబాధితులకు మంత్రి సత్రదానం చేసారు.
అదేరోజు మైదేవ్ గ్రామంలో పెద్దలు కులాలవారికి నిర్మించనున్న అంబేద్కర్ కాలనీకి శ్రీ భీమరావు శంకుస్థాపన చేసారు.
జిల్లా అధికారులు మంత్రి వెంట ఉన్నారు
గిరిజనుల సంక్షేమంకోసం చేపట్టిన వివిధ అభివృద్ధి పథకాల గురించి మంత్రి శ్రీ భీమరావు అదేరోజు భద్రాచలంలో అధికారులతో చర్చలు జరిపించారు జిల్లా కలెక్టరు రెవిన్యూ డివిజనల్ అధికారి పత్యేక డిప్యూటీ కలెక్టర్ (గిరిజన సంక్షేమం) తదితరులు సమావేశానికి హాజరయ్యారు
ఆ తర్వాత మంత్రి గాజులగూడెం కాలనీని సందర్శించారు

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E., Editor Gora Sastry

Prabhat
నేడే చూడండి
ఉదయం 11-30 ఆట
బొబ్బిలి యుద్ధం
ఎన్ టి రామారావు జమున భానుమతి
ఎస్ వి రంగారావు
తదుపరిమార్పు బాలరాజు

రహత్
నేడే చూడండి
మొదటిసారి ఉదయం ఆటలు
ఉదయం 10-30 గం.
కదలడు వదలడు
తా: ఎన్ టి రామారావు జయలలిత
విజయలలిత సత్యనారాయణ

రేపే గొప్ప పునఃప్రారంభం
జోత్స్న సినీసిండికేట్
పెత్తందార్లు
దర్శకత్వం పి.పుల్లయ్య దర్శకత్వం పి.పుల్లయ్య
దీపక్-హైదరాబాదు చిత్రాణి-సికిందరాబాదు
రోజు 3 ఆటలు: 2-30, 6-00 9-30

17వ సంయుక్త వారం
విజయలక్ష్మి మూవీస్
అమ్మమాట
నిర్మాత: జి.వి.యస్.రాజు
దర్శకత్వం: కె.రామచంద్రరావు
బాలాజీ జగత్ అమర్ తాజ్‌మహల్
మూసీరాబాద్ సైదాబాద్ చిల్కలగూడ మల్లేపల్లి
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

15వ సంయుక్త వారం:
సుదర్శన్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-45 6-15, 9-30
సెలెక్టు
కొలాంగ్
రామా వెంకటలక్ష్మి
వరంగల్ ఖమ్మం
-ఇమేజ్ టాకీస్

6వ సంయుక్త వారం
ఫణిభూషణరావు (నాగభూషణం)
అంతా మనమంచికే
బసంత్ అలంకార్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00 9-30
దుర్గా-వరంగల్ సుందర్-ఖమ్మం
విద్యుత్ సరఫరా అంతరాయ అయినందువల అన్నితియేటరులో 3 ఆటలు మాత్రమే

నేడే గొప్ప పునఃప్రారంభం
కుటుంబంతో చూడవలసిన చిత్రం!
గండికోట రహస్యం
రీగల్-బైరతాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30